# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కడప | సంపుటి:01 | సంచిక:154 | మంగళవారం | ఏప్రిల్ 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




కేంద్రీయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్ కె.వి నిర్మాణ స్థలం పరిశీలన

2

# ఏదిరా జర్నలిజం..

# ఎవడురా జర్నలిస్ట్?







-అక్రిడేషన్ ఉంటే జర్నలిస్ట్ అయ్యినట్లేనా...
-లారీ డ్రైవర్...తాపీ మేస్త్రీలకు కూడా అక్రిడేషన్స్ ఉన్నాయ్...
-అక్షరం ముక్కరాకపోయిన జర్నలిస్టే..
-అందుకేగా అడ్డంగా అరెస్ట్ చేయమని అదేశాలు...
-ఆర్థిక రాజధాని విశాఖ లో మంత్రి డోలా మౌఖిక ఆదేశాలిచ్చినట్లు ప్రచారం..
-ఆదేశాలు ఇచ్చారు అమలు చేసి తీరతార...
-అసలు ఎవరు కొసరు ఎవరన్నది ఎలా?
-అందరూ పాత్రికేయులే..అన్నీ పత్రికలే...!
-పత్రికా ప్రమాణాలు తెలియక పోయిన పత్రికాది పతే..
-బిల్డింగ్ ల దగ్గరికి వెళ్తే అరెస్ట్ చేస్తారా..
-అసలు బీల్డింగ్ దగ్గరికి ఎందుకు వెళ్తున్నారు..
-ఆ బిబీల్డింగ్ లో అక్రమాలున్నాయా ఏమిటీ...
-అక్రమ నిర్మాణాలు ఆపితే అడ్డగోలు వ్యవహారాలు ఉండవు గా...
-అవినీతి అనేది వ్యవస్థ లో భాగమే అయిఉంటే...
-లక్షల్లో జీతాలు ... లంచాల కోసం లుచ్చా పనులు చేస్తుంటే ...
-నేతల్లో నీతి లేకపోతుంది...
-రాతల్లోని నీతిని రాద్దాంతం చేస్తుంటే..
-అక్షరానికి ఇక ఎన్ని అగచాట్లు వచ్చునో...

(రామమోహన్ రెడ్డి)

అందరూ శాఖాహారులయితే కుండలోని మాంసాహారం ఏమయిందో అన్న రీతిగా ప్రభుత్వాలు పత్రికా వ్యవస్థపై నేడు ప్రదర్శిస్తున్న తీరు పత్రికా లోకాన్ని మరింత పథనావస్థకు తీసుకెళ్లే విదంగా ఉందని చెప్పక తప్పదం లేదు.రోజు రోజుకు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు పత్రికా వ్యవస్థను తీవ్ర గందరగోళం లో పడేసే విదంగా ఉండటం పత్రికలు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పుకోవాల్సిన పరిస్థితి దాపురించడం అత్యంత బాధాకరం.ఎవడు జర్నలిస్టు..ఏది జర్నలిజం అనే సహజ న్యాయం కరవవుతున్న పరిస్థితి కి పత్రికా వ్యవస్థ దిగజారి పోతుండడమనేది దారుణం.జర్నలిస్ట్ అంటే వార్తలను సేకరించి, పరిశోధించి, ప్రజలకు అందించే వ్యక్తి.జర్నలిస్టుల ప్రధాన లక్ష్యం ప్రజలకు సమాచారం అందించడం,

మిగతా 2లో




## వేస్ట్ మేనేజ్ మెంట్ కు మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత

* బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడవేసే అలవాటు వదిలివేయాలి.
* నాలుగు థీమ్ లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనున్నాము.
* స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే విధానంపై త్వరలో రూట్ మ్యాప్
* సీఎం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

-మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:
వేస్ట్ మేనేజ్ మెంట్ కు పంచాయితీ, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్,బిహేవియరల్ చేంజ్ పై సోమవారం ఒక రోజు వర్క్ షాప్ విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నకు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజూ 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ వస్తుందన్నారు. గత ప్రభుత్వం 80లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 లోపు చెత్తనంతా తొలగించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్ తో కూడుకున్నదని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొలగించడానికి తీసుకుంటున్న ఉత్తమ నిర్ణయాలను క్రోడీకరించి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. ఏరోజుకారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్న దృక్పదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

నాలుగు థీమ్ లు గా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలను ఏ మేరకు సమర్థవంతంగా అమలు చేశామన్నది అన్నింటికన్నా ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండ అవగాహన కలిగిఉండాలన్నారు. అలాగే చెత్త పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్ పై చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నారని, దీంతో ప్రజల్లో చెత్త నిర్వహణపై అవగాహన పెరిగిందన్నారు.

మిగతా 2లో

# దేశ భవిష్యత్ యువత చేతిలోనే

-యువతకు అవకాశాలు కల్పిస్తాం... అందిపుచ్చుకోండి
-ఉద్యోగంతోనే సంతృప్తి చెందొద్దు, సంస్థలను స్థాపించే స్థాయికి ఎదగండి
-2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం
-ఇక అమరావతి అన్‌స్టాపబుల్
-సీఎం నారా చంద్రబాబు నాయుడు
- వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో పాల్గొన్న సీఎంక్యాంపస్‌లో పలు భవనాల ప్రారంభం




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు అందిపుచ్చుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని అన్నారు. విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు. విశ్వనాథన్‌తో నాది ప్రత్యేక అనుబంధం విట్ అధినేత విశ్వనాథన్ సాధారణమైన వ్యక్తిగా తన జీవితం ప్రారంభించి అసాధారణమైన వ్యక్తిగా ఎదిగిన తీరు అభినందనీయం. 20 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నారు. ఆ రోజుల్లో పార్లమెంటులో అన్నాదురైతో తర్వాత కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో పనిచేశారు. విశ్వనాథన్ 2014లో ఎన్నికల ఫలితాలు రాకముందే నన్ను కలిశారు. గెలిచిన వెంటనే అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆ రోజు విట్ కోసం విశ్వనాథన్ గారు 200 ఎకరాలు అడిగారు. నేను 100 ఎకరాలు ఇచ్చాను. వారికి కావాల్సిన మరింత భూమి ఇచ్చే బాధ్యత నాది. అయితే... రాబోయే ఏడేళ్లలో 50 వేల మంది స్టూడెంట్స్ విట్‌లో చదివేలా అభివృద్ధి చెందాలి. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్స్ జరుగుతుండటం అభినందనీయం. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్‌వన్‌గా ఉండాలని నేను కోరుకుంటున్నాను. అమరావతికి తిరుగులేదు :ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనులు పున: ప్రారంభమవుతాయి. నేను అందరిలా మాటలు చెప్పను.

మిగతా 2లో

**ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం**

ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

2

**రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని సీఎం చెప్పారు: రైతులు**

## పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ.. చంద్రబాబు అభినందనలు

న్యూఢిల్లీ: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది నటసింహం నందమూరి బాలకృష్ణను కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన పురస్కారాల్లో కళల విభాగంలో ఏపీ నుంచి ఆయన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు కేంద్రం ప్రకటించింది.నటుడిగా ఆయన చాటుతున్న ప్రతిభ, రాజకీయ నాయకుడిగా, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఆయన సమాజానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపింది. అందుకే భారత ప్రభుత్వం అందిస్తున్న మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌తో సత్కరించినట్లు వెల్లడించింది. తాజాగా నందమూరి బాలకృష్ణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా దిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు.



**సీఎం చంద్రబాబు అభినందనలు :** రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్న నందమూరి బాలకృష్ణకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. కళా, సేవా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న బాలయ్య మరిన్ని నూతన శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా స్పందించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## కేంద్రీయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్ కె.వి నిర్మాణ స్థలం పరిశీలన

ప్రజా భూమి పలాస: పలాసలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణ స్థలాన్ని సోమవారం కేంద్రీయ విద్యాలయ అసిస్టెంట్ కమిషనర్ మంజునాథ్ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సూది కొండకు ఆనుకుని ఉన్న ఈ స్థలం కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి అనువుగా ఉందని తెలిపారు 2025 - 26 సంవత్సరంలో తరగతులు ప్రారంభించేందుకు అణువుగా ఉన్న రైల్వే పాఠశాల భవనాలను పరిశీలించారు కేంద్ర క్యాబినెట్లో ఆమోదం పొందిన వెంటనే పలాసలో తరగతులు ప్రారంభిస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీవో తహసీల్దార్ ఏపీ టీపీసీ చైర్మన్ బాబురావు జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శివిశ్వరావు టిడిపి పలాస పట్టణ అధ్యక్షులు నాగరాజు పట్టణ కార్యదర్శి నవీన్ అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ లక్ష్మణరావు బీసీ సెల్ అధ్యక్షులు కామేష్ కృష్ణారావు దువ్వాడ శ్రీ శ్రీకాంత్ జోగా మల్లీ రవిశంకర్ గుప్త అలిశెట్టి చిన్న అనిల్ శర్మ తమ్మినేని గంగారం నరసింహులు జనసేన జిల్లా కార్యదర్శి సంతోష్ పండ పలాస బిజెపి కన్వీనర్ రామనంద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ మేనేజ్ మెంట్ కు మున్సిపల్ శాఖ అధిక ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి? ఎలాంటి ప్రచారం నిర్వహించాలి అనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత యొక్క ప్రాధాన్యత తెలిసేలా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. చ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడి పట్టాభి మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్ మెంట్ లో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడకి వచ్చిన స్టేక్ హోల్డర్స్ అంతా ఎంతో అనుభవజ్ఞులని వారి సలహాలు, సూచనలు స్వీకరించి స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రణాళికలు రూపొందిస్తామని పట్టాభి రామ్ అన్నారు. అలాగే గత నెల యూరోప్ పర్యటన సందర్భంగా 8 కంట్రీస్ లో ముఖ్యంగా గమనించింది, వారి జీవన శైలిలో స్వచ్ఛతపై ప్రజల్లో ఉన్న అవగాహన అమోఘ మన్నారు. అక్కడి ప్రజలు సైతం ప్లాస్టిక్ బిన్ లో ప్లాస్టిక్, పేపర్ బిన్ లో పేపర్ ఇలా వాటికి కేటాయించి బిన్లలో వాటినే వేస్తున్నారని తెలిపారు. అలాగే మన రాష్ట్రంలో కూడా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే ప్రక్రియ ఏదైనా టార్గెటెడ్ గా ఉంటే ఫలితాలు కూడా త్వరగా వస్తాయని అందులో విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు వారికి తగిన కంటెంట్ ప్రణాళిక బద్ధంగా తయారు చేసి ఇస్తే ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు మరింత చేయుతనిస్తూ వారికి అవగాహన కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. విదేశాల్లో పిల్లలకి చిన్నప్పటి నుంచే ఎడ్యుకేషన్ లో స్వచ్ఛత పైన పాఠ్యాంశాలు ఉన్నాయని అలాగే రాష్ట్రం లో కూడా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా చిన్నారుల పాఠ్య పుస్తకాలలో స్వచ్ఛత గురించి పొందు పరచినట్లయితే విద్యార్థులకు చిన్నతనం నుండే స్వచ్ఛతపై బాధ్యత పెరుగుతుందని పట్టాభి రామ్ అన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. మన దేశంలో కూడా శాశ్వతంగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రజలు తమ కల్చర్ లో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో మన రాష్ట్రం గతేడాది 6 స్థానం లో ఉందని, ఈ ఏడాది మన రాష్ట్రం ర్యాంక్ మరింత మెరుగుపరుచుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ ను డ్రైయిన్లలో వేయరాదని, అలా చేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అనంతరం మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి డైరెక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి. అనిల్ కుమార్ లు ఐఈసీ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంస్థలు, స్టేక్ హోల్డర్స్, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్, పంచాయితీ, మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ యువత చేతిలోనే

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు మంచి చేసి చూపిస్తాను. నాపై నమ్మకం పెట్టుకుని 29 వేల మంది రైతులు, 34 వేల ఎకరాల భూమి రాజధానికి ఇచ్చారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని రైతులు ముందుకురావడం అభినందనీయం. 1991లో ఆర్థిక సంస్కరణలకు మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారు. వాటిని నేను అందిపుచ్చుకున్నాను. భవిష్యత్ ఐటీదే అని గ్రహించి దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాను.14 నెలల్లో హైటెక్ సిటీ నిర్మించాం. ఇప్పుడు రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించాం. త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి ఫౌండేషన్ వేస్తున్నాం. ఒకప్పుడు నేను ఐటీ మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ గురించి మాట్లాడితే అది ఏం చేస్తుందంటున్నారు. ప్రతి ఇంట్లో ఎంట్రప్రెన్యూర్ తయారుకావాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలు అమరావతికి రాబోతున్నాయి. 29 వేల మంది రైతులు, రైతు కూలీలు అమరావతికి సహకరించారు. వారందరినీ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వారిలో కొందరిని దత్తత తీసుకోమని విట్ చాన్సలర్ జి. విశ్వనాథన్‌ను నేను కోరాను. నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకూ మనోళ్లే:విద్యార్థులకు చదువు ముఖ్యం. చదువుతోనే విజ్ఞానం వస్తుంది. జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలంటే వినూత్నంగా ఆలోచన చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5 శాతమే అయినప్పటికీ ఐఐటీల్లో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయి, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం. ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారంసమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న 10 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో, పేదరికంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను పైకి తీసుకురావాలి. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడ కూడదు. పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు చిన్న పనికి కూడా ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర పడిగాపులు పడాల్సి వచ్చేది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,000 సేవలను పెంచుతాం. స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాంఏటా 15 శాతం వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర 2047 సాధించాలని నిర్ణయించాం. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక తయారు చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు. మన ఐక్యతను దెబ్బతీయలేవు. రాష్ట్ర స్థాయిలో ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్‌లో ఏదైనా విపత్తు వస్తే మందులు, ఆహారం డ్రోన్ల ద్వారా పంపవచ్చు.విశాఖకు త్వరలో మెట్రో రైల్అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. విశాఖకు కొత్త ఎయిర్ పోర్టు, మెట్రోతో పాటు త్వరలో గూగుల్ రాబోతున్నది. ఇప్పటికే విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంది. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీ రూ.లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతోంది. రాయలసీమలోనూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం. అనంతపురంలో లేపాక్షి మొదలు ఓర్వకల్లు వరకూ నాలెడ్జ్ హబ్‌గా తయారుచేస్తాం. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. భవిష్యత్ డ్రోన్లదే. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తాం. మోదీ నాయకత్వంలో మేకిన్ ఇండియా కార్యక్రమం కింద 130 బిలియన్ యుఎస్ డాలర్లతో హార్డ్‌వేర్ రంగం అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్‌లో 500 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన ఉత్పత్తులు తయారుచేసే స్థాయికి మన దేశం చేరుతుంది. విట్ విద్యార్థుల ప్రశ్నలు- సీఎం సమాధానాలుఅమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటీ, ఏఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. ఎన్టీఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని అన్నారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని అన్నారు. రాత్రికి రాత్రే జాక్‌పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుంది. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

**-రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి**
**-సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు**
**-అమరావతి అందరిది... రాష్ట్రానికి ఆత్మవంటిది**
**-త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు**
**-ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరా వతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిది.ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలిరాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు.

వారు ఇచ్చిన భూము ల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు చేస్తున్న మంచి పనులను గురించి కూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు. హామీలు నెరవేర్చుకుంటూ ముందుకుఅధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మెందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం. లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమరాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. 175 నియోజకవర్గాల్లోనూ రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి చేసి వన్ ఫ్యామిలీ... వన్ ఎంట్రప్రెన్యూర్ సాకారం దిశగా అడుగు లు వేస్తాం. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం.

ఎరైన్-కో రామాయపట్నంలో, అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతున్నాయి. మిట్టల్ ప్లాంట్ పూర్తయితే రెండు స్టీల్ ప్లాంట్లు, దేశంలోనే ఎక్కువ స్టీల్ ఉత్పత్తి చేసే జిల్లాగా ఉమ్మడి విశాఖ రికార్డు సృష్టిస్తుంది. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. రాయలసీమకు బెంగళూరు, హైదరాబాద్ అనుసంధాన హైవేలు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉంటాయి. తద్వారా లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ మారుతుంది.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని సీఎం చెప్పారు: రైతులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

త్వరలో రాష్ట్ర రాజధాని అమరావతిగా కేంద్ర పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అమరావతి రైతులతో ఆయన సమావేశమయ్యారు. రైతుల పెండింగ్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరగా, 2024 వరకూ హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నందున చట్టం కుదరలేదని సీఎం వెల్లడించారు.

ఆ సమస్య లేదు కాబట్టి అమరావతికి చట్టబద్ధత త్వరలోనే లభిస్తుందని స్పష్టం చేశారు.రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సభా వేదిక వద్ద రాజధాని రైతులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, కుటుంబసభ్యులతో ప్రతీ ఒక్కరూ రావాలని ఆహ్వానం అందించారు.

రాజధాని రైతులకు అండ, భరోసా కల్పించేందుకే తానూ ఆ ప్రాంతంలో ఇల్లు కట్టుకుంటున్నట్లు చంద్రబాబు వారితో అన్నారు. రైతులకు వచ్చిన రిటర్నబుల్ ఫ్లాట్స్‌కు బ్యాంకులు రుణాలు ఇవ్వట్లేదని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. రాజధానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో జరుగుతున్న భూసమీకరణ అంశంపైనా సమావేశంలో చర్చించారు. రైతులకు ఉన్న అనుమానాలను సీఎం నివృత్తి చేశారు.

హైదరాబాద్ మహానగరం తరహాలో అమరావతి అభివృద్ధి చెందాలంటే నగరం విశాలంగా ఉండాలని సీఎం అన్నారు. నగరానికి పెట్టుబడులు, అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటే కలిగే మేలు రైతులకు వివరించారు. చంద్రబాబు వివరణ పట్ల సంతృప్తి చెందామని రైతులు తెలిపారు.

# పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ..

మొదటిపేజీ తరువాయి

బాలయ్య మావయ్య పద్మభూషణ్ పురస్కారాన్ని ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకుంటున్న దృశ్యాన్ని స్వయంగా వీక్షించడం ఎంతో గర్వకారణంగా ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. నటుడిగా, నాయకుడిగా ఆయన అసాధారణ ప్రయాణం మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు.



# ఏదిరా జర్నలిజం... ఎవడురా జర్నలిస్ట్?

మొదటిపేజీ తరువాయి

వారిని అవగాహన కలిగించడం,పౌర సమాజంలో చర్చను ప్రోత్సహించడం. జర్నలిజం నీతి నిష్పాక్షికంగా తటస్థంగా ఉండాలని కోరుతుందా లేదా అనే దానిపై అనేక చర్చలు కేంద్రీకృతమై ఉన్నాయి. జర్నలిస్టులు ఒక నిర్దిష్ట సామాజిక సందర్భం నుండిఅందులో భాగంగా వార్తలను ఉత్పత్తి చేస్తారనే వాస్తవం, మరియు వారు వృత్తిపరమైన నీతి నియమావళి ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు. అలాగే అన్ని చట్టబద్ధమైన దృక్కోణాలను సూచించడానికి తమ వంతు కృషి చేస్తారనే వాస్తవం వాదనలలో ఉంది. అదనంగా, ఒక విషయం యొక్క సంక్లిష్టమైన మరియు ద్రవ కథనాన్ని తగినంత ఖచ్చితత్వంతో అందించగల సామర్థ్యం కొన్నిసార్లు విషయాలతో గడపడానికి అందుబాటులో ఉన్న సమయం, కథను చెప్పడానికి ఉపయోగించే మాధ్యమం యొక్క ఖర్చులు లేదా పరిమితులు మరియు ప్రజల గుర్తింపుల యొక్క పరిణామ స్వభావం ద్వారా సవాలు చేయబడుతుంది.ఇలాంటి జర్నలిస్టులు ఎందుకు నీచంగా చూడబడి అరెస్టు చేయండనే స్థాయికి దిగజారి బ్రతకాల్సిన పరిస్థితి దాపురించిందో ఆలోచన చేయలేక పోతుండడం అత్యంత బాధాకరం. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. పత్రికను పైకి తేవడానికి నార్ల అనేక కొత్త ఒరవడులు ప్రవేశ పెట్టారు. ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు. కానీ నేడు పత్రికల ముసుగులో పత్రికా విలేకరుల ముసుగులో కొంతమంది ఇతరులు దూరడం తో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఎవడు జర్నలిస్టు అనేది ఎలా దేనిని ప్రామాణికగా తీసుకోవాలో కూడా తెలియని వైచిత్రి ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నారు అధికార యంత్రాంగం. ఐడి కార్డు ప్రామాణికమా అంటే ట్యూబ్ లు అధికమై సైకిల్ ట్యూబ్ లారీ ట్యూబ్ లాగా సోషియల్ మీడియా ఎక్కువగా అయ్యి లోగోలు కనిపిస్తున్నాయి.ఇక అదే తరహాలో పిడీఫ్ రూపం లో వేల పత్రికలు వాట్సఫ్ గ్రూప్ లలో హల్చల్ చేస్తున్నాయి.ఒక పత్రిక అంటే ఎలా ఉండాలో తెలియని వారు కూడా ఎడిటర్ లని తాము కూడా పత్రికాధిపతులమని చెలామణి అవుతూ కనీస ప్రమాణాలు పాటించకుండా ఐడి కార్డులు లారీ డ్రైవర్లకు,ఆటో వాలకు,తాపీ మేస్త్రీ లకు ఇస్తుంటే కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాలు అక్రిడేసన్స్ కుడా లారీ డ్రైవర్ కు స్టాపర్ అని బ్యూరో అని ఇచ్చి కాయ్ రాజా కాయ్ అంటూ వసూళ్లకు పంపు తుంటే అక్రమ బిల్డింగ్ లు,పిడిఎస్ రైస్ ,కల్తీ నెయ్యి ,ఉప్పు,పప్పు ,ఇసుక మట్టి ఇలా అనేక రకాల మాఫియాలోకి దూరి వారు కూడా వ్యాపారం కి అండగా ఉంటూ రాజ్యమేలుతూ ఉన్నారు.ఒక విలేకరుల సమావేశం పెడితే కుర్చీలు కూడా వేయలేని స్థితిలో ఆయా నేతలు కానీ అధికార వ్యవస్థలు ఉంటున్నాయంటే మీడియా అన్నది ఏ స్థాయిలో ప్రభావితం చేస్తున్నాయో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. అక్షరం ముక్కరాదు కనీసం తన జేబులో ఉన్న ఐడి కార్డు ఇచ్చిన సంస్థ పేరు స్పష్టంగా ఇంగ్లీషు కాదు తెలుగులో కూడా రాయలేని మేధావి వర్గాలు మీడియా ముసుగులో చేస్తున్న అరాచక పనుల వల్ల నేడు అరెస్ట్ చేసేయ్యండని ఆదేశాలు ఇచ్చే స్థాయికి పరిస్థితి దిగజారి పోయింది. గత రెండు రోజుల క్రితం విశాఖలో ఆజిల్లా ఇన్చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి నేరుగా జిల్లా కలెక్టర్ కే మౌఖిక ఆదేశాలు ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది.ఉమ్మడి విశాఖ జిల్లాలో బిల్డింగ్ నిర్మాణ దారుల విషయంలో తలెత్తిన వివాదం ముదిరి నేరుగా మంత్రే అరెస్ట్ చేయండని అనే స్థాయికి పరిస్థితి దాపురించడం కేవలం జర్నలిస్టుల ముసుగులో యుర్నలిస్టులు చేస్తున్న నీచమైన పనుల వల్లే అన్నది వాస్తవం.ఒక విశాఖపట్నం లోనే కాదు విజయవాడలో మరి దారుణంగా పరిస్థితి దిగజారి పోయిందని చెప్పాలి.పంపకాల్లో తేడా లు ,ఆధిపత్యం లో తేడాలు వచ్చి ఏకంగా నీచాతి నీచమైన స్థాయికి దిగజారి కుటుంబ విలువలు కూడా పక్కన బెట్టి కేసులు ఒకరి మీద ఒకరు పెట్టుకునే స్థితికి వచ్చారంటే జర్నలిజం అనేది ఏ స్థాయికి దిగజార్చు తున్నారో అర్థం చేసుకోవాలి.ఓ బిల్డర్ వద్ద తలెత్తిన వివాదం కొన్ని కేసుల వరకు వెళ్లి అర్ధరాత్రి వరకు స్టేషన్లో పంచాయితీలు చేసుకుంటే కొందరు బెజవాడ ను శాసించేది మేమే అని నకిలీ అక్రిడేసన్స్ కలిగి చెలామణి అవుతున్న దురదృష్టకర స్థితిలో కి జర్నలిజాన్ని జర్నలిస్టు ల ముసుగులో ఉన్న లారీ డ్రైవర్ లు,తాపీ మేస్త్రీ లు తీసుకెళ్లి పోయారన్నది అక్షర సత్యం గా నిలుస్తుంది. ఒకనాడు ఒక కథనం వస్తే మంత్రి పదవులకే ప్రమాదం వచ్చేది.సీట్లు కూడా గల్లంతయ్యేవి.కానీ లక్షల్లో జీతాలు తీసుకుంటూ కూడా లంచాల కోసం లుచ్చా పనులు చేస్తున్న కూడా వాటిని ఎత్తి చూపిన కథనాలను రాసే వారినే కేసుల్లో ఇరికించే స్థాయికి పరిస్థితి ఏర్పడింది. నేడు ఎంతో మంది నేతలు నీతి తప్పిన పనులు చేస్తున్న జర్నలిజం లో నీతి తప్పిన వారు అధికం అవ్వడంతో పత్రికల పై బురదజల్లడం ,పాత్రికేయులపై దాడి చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇప్పటికయినా ప్రభుత్వం నిర్దిష్ట మైన విధానంతో ఒక కార్యాచరణ రూపొందించి నకిలీలు ఏరివేత చేపట్టి జర్నలిజం లో ఉన్న యర్నలిజాన్ని కూకటి వ్రేళ్ళతో పెకిలించి వేయాలని పత్రికా లోకమ్ కోరుకుంటుంది

ప్రజాభూమి


## విశాఖ 7వ మేయర్ గా... మూడవ జీవీఎంసీ మేయర్ గా....పీలా శ్రీనివాస్

### బీసీ జనరల్ కోటాలో మేయర్ ఎన్నిక



ప్రజా భూమి విశాఖపట్నం,

కోరం సరిపోవడంతో మేయర్ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి పేరు పీలా శ్రీనివాస్ ను బలపరిచిన ఎమ్మెల్యే వంశీకృష్ణ బీజేపీ నుంచి ఎన్ డి ఎఅభ్యర్థి గా పీలా శ్రీనివాస్ ను సెకండ్ ప్రొపోజ్ చేసిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుమేయర్ గా పీలా శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా డిక్లర్ చేసిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్మేయర్ గా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నుంచి సర్టిఫికెట్ అందుకున్న పీలా శ్రీనివాస్

## చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు మత్స్యకారుల పాలాభిషేకం

ప్రజా భూమి విశాఖపట్నం,



రాష్ట్ర మత్స్యకార కులాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా, మత్స్యకార నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శనివారం సాయంత్రం విశాఖపట్నం పౌరగ్రంథాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం మత్స్యకార నేతల ఉత్సాహం నిలిచిందిజి.ఓ. నెం.217 రద్దు, జీవన భృతి రూ.20,000 పెంపు, ఆయిల్ సబ్సిడీ, వేట పరికరాల పంపిణీ వంటి పథకాల అమలుకు కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారులు కూటమి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. రాబోయే రోజుల్లో మత్స్యకార కులాల అభివృద్ధికి మద్దతు కొనసాగించాలని నేతలు కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నడకుదిటి అర్జున్, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, చైర్మన్ చిలకలపూడి పాపారావు, పీజీ అప్పారావు, తెప్పల శాంతారామ్, కాటా గోపి, తుమ్మల రమేష్, మాతా గురునాథరావు, పుట్టా శివ, సాయి బలరాం, జీవి రమణారావు, అంగ కృష్ణ, పలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. సోమవారం ఏలూరు 1టౌన్లోని అంజుమన్ ఫంక్షన్ హాల్లో హజ్ యాత్రకువెళ్ళే హాజీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి హాజీలకు మెడికల్ కిట్లు, బ్యాగులు, మెడికల్ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లింలను అన్నివిధాలా ఆదుకునేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. ముస్లింల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఉమ్మడి జిల్లా హజ్ సర్వీస్ సొసైటీ ప్రెసిడెంట్ షేక్ నసీరుద్దీన్, అంజుమన్ ప్రెసిడెంట్ జబివుల్లా, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.

## అగ్ని బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలి: సిపిఐ


ప్రజా భూమి, వేలేరుపాడు



అగ్ని బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కమిటీ ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వేలేరుపాడు మండలం మద్ది గట్ల గ్రామంలో ఇటీవల కంగాల సత్తిబాబు తాటాకిల్లు ప్రమాదవశాత్తు కాలి పోయింది. వారికి ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి సహాయం అందలేదు. సుమారు 3 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. వారికి ప్రభుత్వం వెంటనే స్పందించి పక్కా ఇల్లు మంజూరు చేసి, ఆస్తి నష్టం అంచనా వేసి వారికి తక్షణ సాయం చేయాలని సిపిఐ మండల పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ మండల పార్టీ తరఫున వారి కుటుంబానికి నిత్యవసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, మండల కౌన్సిల్ సభ్యులు సోడే సత్తిబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం రోడ్డు వేస్తున్నారంటూ ఉప్పలపాడు గ్రామస్తులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు

ప్రజా భూమి గండేపల్లి .



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులను కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తున్నారంటూ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు సోమవారం మండల అధికారుల సమక్షంలో నూతనంగా వేస్తున్న రోడ్డుపై ఫిర్యాదు చేశారు.ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద మల్లేపల్లి జాతీయ రహదారి నుంచి సుమారు 7:30 కిలోమీటర్లు మేర రాజపూడి వరకు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో తారు రోడ్డు శాంక్షన్ అయ్యిందని అయితే ఈ రోడ్డు నాణ్యతలో లోపం ఉందని గతంలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి నాసిరకం మెటీరియల్ వాడి రోడ్డు వేయడం వల్ల వెంటనే పాడవుతుందని తెలిపారు. అధికారులు వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి సోమరాజు, తిరణాల భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు పరామర్శ

ప్రజా భూమి గండేపల్లి.



ఇటీవల హైదరాబాదులో మరణించిన గండేపల్లి గ్రామానికి చెందిన కట్ట అప్పన్న అన్నయ్య కుమారుడు కట్టా సత్తిబాబు మరణించడంతో వారి కుటుంబాన్ని,ఇటీవల మరణించిన గండేపల్లి గ్రామానికి చెందిన మాదాబత్తుల శ్రీను,జంగా పుల్లారెడ్డి కుటుంబాన్ని, ఉప్పలపాడు గ్రామానికి చెందిన చేవా నరసింహమూర్తి తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బొల్లంరెడ్డి రామకృష్ణ,యలమాటి కాశి,కంటిపూడి రామయ్య, పైల వెంకన్న, మాసిన బాబురావు, నాలం వీరబాబు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అవరోధాలను అధిగమించి.. ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి
- సమాజంలో అందరితో సమానంగా ఎదగాలి
- 173 మందికి రూ. 18.70 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం: శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అవరోధాలను అధిగమించి.. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా మహేశ్వరరావు, అధికారులు, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని ఉపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన 173 మంది లబ్ధిదారులకు రూ. 18.70 లక్షల విలువైన 273 పరికరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, బ్రెయిలీ కిట్లు, క్రచ్ ఎల్బోలు, టీఎల్ఎం కిట్లు, వీల్ ఛైర్లు, వాకింగ్ స్టిక్‌లు, రోలటార్లు వంటివి అందజేయడం జరిగిందన్నారు. ఈ ఉపకరణాలు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని.. ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపుతోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవాలన్నారు. రానున్న రోజుల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటోందని, ప్రభుత్వ సదుపాయాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. భవిష్యత్తులోనూ విభిన్న ప్రతిభావంతులకు ఇదేవిధమైన సహాయం అందుతుందని, సదరం సర్టిఫికెట్లతో కొత్త పెన్షన్లు కూడా అందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు రూ. 6 వేల పెన్షన్ అందుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమగ్రాభివృద్ధిలో ఎన్‌జీవోలు కూడా భాగస్వాములవుతున్నాయన్నారు. విభిన్న ప్రతిభావంతులు బాగా చదువుకునేందుకు తోడ్పడే ఉపకరణాలు అందించడం జరుగుతోందని.. ఎన్ని కావాలన్నా ఇలాంటి ఉపకరణాలు సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు.కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, సమగ్ర శిక్ష అధికారి ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఇంటి ఆడబిడ్డల విద్యా బాధ్యతలు చేపట్టిన మణికర్ణిక యువజన సంఘం

**విద్యాంజలి కార్యక్రమానికి 80,000 చెక్ ను అందించిన మెడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు మెడిది రావు**

**నేడు అమ్మాయి చదివితే బ్యావిష్యత్తులో తన కుటుంబం అంతా చదువుతుంది**

ప్రజా భూమి జగ్గంపేట





మణికర్ణిక యువజన సంఘం వారు విద్యాంజలి అనే కార్యక్రమం ద్వారాపేద ఇంటి ఆడబిడ్డలను చదివించడమే లక్ష్యం అని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన పేద విద్యారనీలకు విద్యను అందింస్తూన్నాము అని అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష అన్నారుదానిలో భాగంగానే విద్యార్థినీల ఇంటికి వెళ్ళి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ఎంపిక చెయ్యడం జరిగిందని

విద్యాంజలి కార్యక్రమం లో 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి బాగా చదవుకోవాలనే కోరిక ఉన్న కానీ తండ్రి లేని కారణంగా ఆర్థిక పరిస్థితిని ఇంటర్ విద్యకోసం సతమతం అవుతున్న 2 అమ్మాయి బూరుగుపూడికి గ్రామానికి చెందిన టప సంజన,నీలాద్రి రావు పేట సోదగిరి కీర్తన మరియు ఒక కంటి చూపుతో కష్టపడి చదివి 529 మార్కులు సాధించిన%%.రాగంపేటకు చెందిన దోళ్ళ హెబ్సిబా తండ్రి అనారోగ్యం కారణంగా తొడబుట్టువలతో ఇళ్ళు గడవడమే కష్టము అనుకున్న పరిస్థితుల్లో చదువుపై ఉన్న ఇష్టాన్ని కోరికను చంపుకొని మానెయ్యాల్లి అనుకున్న పరిస్థితుల్లో ఉన్న ఒక ఆడబిడ్డ

మొత్తం 3 ఆడబిడ్డలకి మన మణికర్ణిక టీం తీసుకొని పూర్తి విద్యా బాధ్యతలను చేపట్టడం జరిగింది...3 అమ్మాయిల చదువుకి ఆర్థికంగా పూర్తి విద్యా బాధ్యతలను మెడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు మెడిది రావు 80,000 రూపాయల చెక్ ను మణికర్ణిక యువజన సంఘానికి అందించడం జరిగింది, అమ్మాయిల ముగ్గరిని జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద కళాశాలలో జాయిన్ చేసి ఫీజు కట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడిది సుబ్బయ్య ట్రస్ట్ సభ్యులు సుజాత,రామ్,అంజనీ కుమారి,రోజా,టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీను,మణికంత,రమణి చిన్ని,వంశీ,వీరబాబు,పీలా మణికంత మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

### ఈ వారం దాత కీర్తిశేషులు గళ్ళ నాగరాజు (బాబి) జ్ఞాపకార్థంవారి సోదరులు గళ్ళ అప్పలరాజు, కుటుంబ సభ్యులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈవారం ఆర్థిక సహాయం అందించిన దాత జగ్గంపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన టిడిపి యువనేత కీర్తిశేషులు గళ్ళ నాగరాజు (బాబి) జ్ఞాపకార్థం వారి సోదరుడు గళ్ళ అప్పలరాజు, కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేదవాడి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే ఆ తర్వాత వచ్చిన వైసీపీ అన్నా క్యాంటీన్ రద్దుచేసిందని జగ్గంపేట నియోజకవర్గం లో గత మూడున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారని అప్పటినుండి దాతల సహకారంతో కొనసాగుతుందని అన్నారు. ఈ వారం అన్నా క్యాంటీన్ ను టిడిపి యువ నాయకుడు స్వర్గీయ గళ్ళ బాబి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయంతో నిర్వహించారని చిన్న వయసులోనే బాబి దూరమైన వారి పేరు న అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, గల్లా శ్రీను, గళ్ళవీర్రాజు, గుడివాడ రాజారావు, ఆడప శ్రీను, రాయి వీర వెంకట సత్యనారాయణ, గుడివాడ సత్తిబాబు, దా పర్తి సీతారామయ్య, బద్ది సురేష్, రాయి సాయి, నకిరెడ్డి సూర్యవతి, గంధం రాంబాబు, తోట పద్మనాభం, గుడివాడ శివ, గుడివాడ పెద్దకాపు, గళ్ళ పవన్ కుమార్, గళ్ళ ఈశ్వరరావు, శెట్టిపల్లి నూకరాజు, పాండ్రంగి అచ్చారావ్, ఎండి కాజా, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో టాపర్లకు అభినందన సత్కారాలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఇటివల విడుదలై 10 వ తరగతి ఫలితాల్లో రామచంద్రపురం డివిజన్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సత్కారాలు కోనసీమ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగాయి.ఈమేరకు రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి .రామలక్ష్మణమూర్తి అధ్యక్షతన ప్రగతి రామారెడ్డి సౌజన్యంతో రామచంద్ర డివిజన్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన పసుపులేటి వెంకటలక్ష్మి రమ్య 589/600 మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలక చెందిన విద్యార్థిని, అలాగే రామచంద్రపురం పిల్లావారి వీదిలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వెలగల లలిత అభినవ చంద్రహాస 589/600 మార్కులు, అదేవిధంగాబోనం వెంకట భాస్కర శ్రీరామ్ 588/600 మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాలువా జ్ఞాపిక పెన్ ఇచ్చి విజేతలను సత్కరించారు .ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలంఎంఇవో -1 టి వీర్రా ఘవరెడ్డి, ఎంఇవో-2 నాగేశ్వరి, జిహెచ్ ఎం పి. రాంబాబు, కొర్ల సత్యనారాయణ, జి సుబ్రహ్మణ్యం, సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజేతలకు ఈసంధర్భంగా అభినందనలు తెలిపారు.

## కిషోర్ వికాసం పై బాలికలకు అవగాహన కల్పించాలి :సిడిపిఓ పూర్ణిమ

ప్రజాభూమి జగ్గంపేట





కిషోర్ వికాసం పై బాలికలకు అవగాహన కల్పించాలని జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి పూర్ణిమ అన్నారు. కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శివ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు బాలికలకు కిషోర్ వికాసం పై అవగాహన కల్పించాలని అన్నారు.. ముఖ్యంగా అక్షయ తృతీయ పురస్కరించుకుని 18 సం. వయసు పూర్తికాని ఆడపిల్లలకు వివాహములు చేసేందుకు పెద్దలు ప్రయత్నిస్తుంటారని అటువంటి వివాహాలు జరగకుండా ఆపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యము, పోషకాహారము, సంరక్షణ, తదితర అంశములపై బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు గాను గ్రామస్థాయిలోకమిటీ ఉంటుందని. ఈ కమిటీ లో మహిళా పోలీసు కన్వీనర్ గాను అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు కమిటీగా ఉంటారని వారు గ్రామాలలో మే రెండవ తేదీ నాటికి సెలవుల్లో ఉన్న బాలికలను, బడి బయట ఉన్న బాలికలను జతపరిచి గ్రూపుఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం జగ్గంపేట ప్రాజెక్టు పరిధిలోని కిర్లంపూడి మండలం బూరుగుపూడి, జగ్గంపేట గ్రామాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి సహాయం

ప్రజా భూమి, వేలేరుపాడు



రెండు రోజులక్రితం మద్దిగట్ల గ్రామంలో జరిగినటువంటి అగ్ని ప్రమాదంలో కంగాల, సత్తిబాబు ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఇది తెలుసుకున్న కూటమి నాయకులు, వేలేరుపాడు జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్, స్పందించి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు తెలియజేసారు. బాలరాజు త్వరలో సత్తిబాబు కుటుంబాన్ని కలుస్తా అని, జనసైనికులు, మరియు కూటమి నాయకులు ఆ బాధిత కుటుంబానికి అండగా ఉండి భరోసా కల్పించాలని పిలుపినిచ్చారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం.వేలేరుపాడు జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ , బీజేపీ మండల అధ్యక్షులు, ఓలేటి, బాలకృష్ణ, టీడీపీ నాయకులు చాపర్ల, శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్లు కూరగాయలు మరియు నిత్యావసర సరుకులు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం లో జనసేన ప్రధాన కార్యదర్శి, కుడియం భాను. జనసేన కార్యదర్శులు గడిదేశి చంటి, శివరాం, వంశీ, కిరణ్, సాయి, వినోద్, మనోజ్, పవన్ మరియు మద్దిగట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితకుటుంబానికి సహాయం చేసిన కూటమి నాయకులు.

ప్రజా భూమి , వేలేరుపాడు



మద్దిగట్ల గ్రామంలోఅగ్ని ప్రమాదంలో కంగాల సత్తిబాబు అనే వ్యక్తికి సంబంధించిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మండలంలోని జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో సోమవారం కంగాల సత్తిబాబు కుటుంబానికి కూటమి నాయకుల సారధ్యంలో నిత్యవసర వస్తువులైనటువంటివి 25 కేజీల బియ్యం, వారం రోజుల సరిపడ కూరగాయలు వంట సామాగ్రి (పాత్రలు)అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోవడం బాధాకరమైన విషయం కుటుంబం మొత్తం నిరాశ్రయులైనారు. అదృష్టం కొద్ది ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లి వీరికి న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు. అదేవిధంగా స్థానిక రెవిన్యూ సిబ్బందితో ఫోన్లో మాట్లాడి వీరికి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రావలసినటువంటి నిత్యవసరాలు బియ్యం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణి

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట శివారు వై కాలనీ లోని అల్లూరి సీతారామరాజు నగర్ కు చెందిన యువకులు ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ ఆకలి అన్నవారికి డొక్కా సీతమ్మ కడుపు నింపే ప్రయత్నం చేసి ఆంధ్రుల అన్నపూర్ణగా వెలుగొందారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యావన్మంది నాగరాజు, కోడూరి చైతన్య, మణికంఠ, వీరమల్ల మధు, తమ్మినేని శ్రీను, బట్టా సుబ్బు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కొండ పుష్ప అలంకరణ వేడుకలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలం రామన్నపాలెం గ్రామంలో కొక్కొండ వెంకటాచారి, లక్ష్మి నరసమ్మ కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొని నభిత చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనతో పాటు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్నపాలెం సర్పంచ్ రాయంకుల సత్య నారాయణ , డాక్టర్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ రామకృష్ణా , గుర్రాల రవి , ఎర్రు శ్రీను బాబు , కొమ్మిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయండి
### రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర రాజధాని అమరావతిలో మే నెల రెండవ తేదీన జరగనున్న ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సింగనపల్లిలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మే 2 తారీఖున అమరావతి పనులను పున ప్రారంభించడానికి వస్తున్నట్లు తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా పోలవరం నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో జనాభా హాజరు కావాలని, ప్రధాని పర్యటన విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులకు మరియు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ భూమి పూజ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



స్థానిక కుమ్మరి గట్టు శ్రీ విజయ గణపతి ఆలయం సమీపంలో కొమ్ముగూడెంకు చెందిన దాత ఆలపాటి దుర్గారావు ఇచ్చిన స్థలంలో నిర్మించనున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయం భూమి పూజ ఈనెల 30వ తేదీన జరగనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొండేపాటి రామకృష్ణ, పెనుగుర్తి సోంబాబు తెలిపారు. విజయ గణపతి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల 16 నిమిషాలకు రోహిణి నక్షత్రయత్త మిధున లగ్నమందు ఆలయ శంకుస్థాపనకు ముహూర్తం నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులచే ప్రత్యేక పూజలు జరుపబడునని తెలిపారు.

## వీరవల్లి శంకరరావుకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని ఉచిత పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి


ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో శారీరక విభిన్న ప్రతిభావంతులయిన జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు వీరవల్లి శంకర రావు రూ 65 వేలు విలువచేసే మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని జిల్లా కలెక్టరు ఉచిత పంపిణీ చేశారు.మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేయవలసినదిగా కోరుచూ పిజిఆర్ యస్ కార్యక్రమము నందు గతంలో అర్జీ సమర్పించుట జరిగింది. దీంతో జిల్లా కలెక్టరు స్పందించి మూడు చక్రాలు వాహనాన్ని మంజూరు చేసి ఈ రోజు పంపిణీ చేయుట జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మూడు చక్రాల బ్యాటరీ వాహనం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకుని కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి సూచించారు. మూడు చక్రాల బ్యాటరీ వాహనం ఉచిత అందజేసినందులకు వీరవల్లి శంకరరావు జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ షాప్ వ్యర్థాలతో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించండి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



చికెన్ షాప్ నుండి వస్తున్న వ్యర్థాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం,, తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కె.జ్యోతికి కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం, ప్రజాసంఘాలు, రాజీవ్ నగర్ కాలనీ దళితులు, గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ మాట్లాడుతూబుట్టాయిగూడెం తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా పంచాయతీ కాంప్లెక్స్ లో గిరిజన వ్యక్తి పేరుతో (బినామీ పేర్లతో) గిరిజనేతరులు కోళ్ల ఫారం, చికెన్ షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. కోళ్ల వ్యర్థాలను డ్రైనేజీలో వేయటం వల్ల ఆ డ్రైనేజీ ప్రాంతంలోనిప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. రాజీవ్ కాలనీలోని దళిత పేట వరకు ఈ డ్రైనేజీ నీళ్లు ప్రవహించి, దళిత పేట వద్ద డ్రైనేజీ నీళ్లు స్టాక్ అవడంతో మురికి కూపంగామారి చుట్టుపక్క ప్రజలందరూ చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. దళితపేట వరకే ఉన్న డ్రైనేజీని తాళ్లచెరువు వరకు పొడిగించాలని, రాజీవ్ కాలనీకి వెళ్లే డ్రైనేజీలో కోళ్ల వ్యర్థాలు వదిలిన చికెన్ కోళ్ళు వ్యాపారస్తులపై చర్యలు తీసుకొని, పంచాయతీ కాంప్లెక్స్ లో ఉన్న కోళ్ల ఫారం, చికెన్ వ్యాపారాలను వెంటనే తొలగించాలని రాజీవ్ నగర్ కాలనీ ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు ఈ కోళ్ల ఫారం, చికెన్ షాప్ నుండి వెలువడే దుర్వాసన వల్ల బుట్టాయిగూడెం తహశీల్దార్ కార్యాలయంకు ప్రజలు సైతం తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు శిఖామణి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అమర్తుల యేసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, కమ్యూనిటీ సభ్యులతో ఏ ఎస్ డి ఎస్ ముఖాముఖీ సమావేశం


ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆకార్యాలయ సమావేశ మందిరం వద్ద సోమవారం మండల స్థాయి అధికారులు, కమ్యూనిటీ సభ్యులతో ఇంటర్ ఫేస్ సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వై. సరస్వతి మాట్లాడుతూ గ్రామ సభలో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇచ్చినటువంటి భూమికి సంబంధించిన ధరఖాస్తులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ మరియు వెబ్ ల్యాండ్ కి సంబంధించి అప్లికేషన్స్ ఇచ్చారు. పైనుండి సూచనలు రాగానే వాటిని పరిశీలించి సర్వే చేస్తాము అని తెలిపారు. అన్ని గ్రామాలలోకి మేము రోజు వెళ్లలేము, కానీ గాంధీ బాబు వారి స్టాఫ్ ద్వారా గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని మా దృష్టికి తీసుకొస్తున్నారు. దాని ద్వారా మేము యాక్షన్ తీసుకుంటున్నాము, మేము రిపోర్ట్ని కలెక్టర్ కు మరియు పిఓ కు పంపిస్తున్నాము, ఇలా సభలు జరగడం మాకు చాలా ఉపయోగపడు తున్నాయి, స్వచ్ఛంద సంస్థ మా మండలంలో ఉండడం మాకు అదృష్టం అని తెలిపారు. తదుపరి పి.రామాంజనేయ ప్రసాద్ ఎంపీడీవో మాట్లాడుతూ వీడో పెన్షన్ ఇప్పుడు గ్రామ సచివాలయం లాగిన్ లో ఆన్లైన్ చేస్తే ఆమోదం అవుతాయని తెలిపారు. రోడ్లకి సంబంధించి ఉపాధి పని ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ సచివాలయంలో కానివి ఇప్పుడు ఇచ్చారు కాబట్టి వాటిని పరిశీలించి పరిష్కరిస్తాం చేస్తామని తెలిపారు. రేఖపల్లి వెలుగు ఏ పి ఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మహిళా జీవనోపాధికి బ్యాంకు లింకేజీ లు, గ్రామ సంఘాలు సక్రమంగా నడవడానికి శిక్షణా కార్యక్రమాలు, బాలింతలకి, పిల్లలకి మరియు గర్భిణీలకు న్యూట్రిషన్ గురించి, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన, రైతు మిత్ర సంఘాల 100 గ్రూపులు చేయించి 20 లక్షల 50 వేలు ఇచ్చారు, ఇంకా 25 లక్షలు అప్పుగా ఇవ్వడానికి అవకాశం ఉందని తెలిపారు. 12% వడ్డీతో అప్పు మంజూరు చేస్తామని తెలిపారు. వి. ఆర్. పురం %ఒ% కూనవరం మండలం సి డి పి ఓ నాగలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలని అరికట్టాలని, అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పాలు మరియు గుడ్లు గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ గ్రామాలలో ఉన్న పరిష్కారం కానీ సమస్యలను అధికారులకు దరఖాస్తుల రూపంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, సెక్రటరీలు, సర్పంచులు, యూత్ లీడర్, రైతులు మరియు ఏ ఎస్ డి ఎస్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో వచ్చిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన కూనవరం సీ.హెచ్.సీ వైద్యులు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల పరిధిలోని శ్రీరామగిరికి గ్రామానికి చెందిన ముత్యాల వెంకట నారాయణ శనివారం అస్వస్థత కు గురి కావడంతో, హుటాహుటిన కుటుంబ సభ్యులు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వెళ్ళటంతో, ఆసుపత్రికి వచ్చిన సమయంలో ఛాతిలో నొప్పి, వొళ్ళంతా చెమటలు పడుతుండడంతో వైద్యాధికారులు వైద్య సిబ్బంది వెంటనే ఆయనను పరీక్షించి, ఈసీజీ పరీక్ష చేసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు, డ్యూటీ వైద్యాధికారి డా. సీ. తేజ లు ముత్యాల వెంకట నారాయణకు గుండె నొప్పి గా గుర్తించి, వెంటనే ఆసుపత్రి లో అందుబాటులో ఉంచిన రూ. 40 వేల విలువైన గుండెకు సంబంధించిన టెనెక్టో ప్లస్ ఇంజక్షన్ను ఆయనకు చేశారు. ఈ ఇంజక్షన్ ఇవ్వడం తో ఆ వ్యక్తి కి ప్రాణాప్రాయం తప్పిందని సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు తెలిపారు. పేషెంట్ సరైన సమయానికి కోతులగుట్ట ఆసుపత్రికి రావడం వెంటనే ఈ ఇంజక్షన్ ఇవ్వడం తో ప్రాణాలు కాపాడమని తెలిపారు. ప్రస్తుతం ముత్యాల వెంకట నారాయణ ను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజమండ్రి కి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఎవరికైనా గుండె సంబంధించిన సమస్య ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా కోతులగుట్ట ఆసుపత్రి కి రావాలని గుండెకు సంబందించిన టెనెక్టో ప్లస్ ఇంజక్షన్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తన తండ్రి ప్రాణాలు కాపాడం పట్ల కుటుంబ సభ్యులు వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రవనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆంధ్రవనవాసి కళ్యాణ్ ఆశ్రమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంనీ వి. ఆర్. పురం, మండలం కేంద్రంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈవైద్య శిబిరాన్ని మామిడి రాజు జ్యోతి ప్రజ్యోలన చేసి ప్రారంబించారు, ఈ సందర్భంగా మామిడిరాజు మాట్లాడుతూ ప్రతినెల ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తారని ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా వైద్యుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ పక్షవాతం, గుండెపోటు, షుగర్, బీ.పీ, మందులు కూడా ప్రతి నెల ఉచితంగా అందిస్తారని, ఎవరికైనా ఆపరేషన్ చేయాలని డాక్టర్స్ నిర్ణయం చేస్తే ఆంధ్రా వనవాసి కళ్యాణ్ ఆశ్రమంవారు, సొంత ఖర్చులతో రోగులను విశాఖపట్నం తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తారని అక్కడ రోగితో పాటు ఒక మనిషి తోడుగా వస్తే వారికి అక్కడ ఉచిత వసతి భోజనం ఏర్పాటు చేస్తారని అయన తెలిపారు. ప్రతి నెల ఈ డివిజన్ వ్యాప్తంగా సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, అన్నారు. అలాగే ఎవరైనా యువతీ యువకులు స్వచ్ఛందంగా ఈసంస్థలో సేవ చేయాలని అనుకుంటే వారిని మా సంస్థ తరఫున గ్రామానికి ఒక కార్యకర్తలని నియమిస్తామని వారికి ఒక నెలశిక్షణ ఇచ్చి గ్రామంలో ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేసే కార్యక్ర మాన్ని చేపడతామన్నారు. కనుక స్థానిక యువకులు ఎవరైనాసరే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చుని చెప్పారు. వీరితోపాటు మండల కోఆర్డినేటర్, మండల సూపర్వైజర్ ని కూడా నియమిస్తామని వారికి నెలకు 3000 రూపాయలు కూడా చెల్లిస్తామని, టి.ఏ.డి. ఏ.లు కూడా ఇస్తామని, సేవా దృక్పథంతో ఎవరైనా సరే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మండల కోఆర్డినేట్ ప్రసాద్, మాట్లాడుతూ ఎవరికైనా, మేజర్ సమస్యలు వస్తే ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో అర్జీ పరిష్కారంపై అధికారులకు అభినందనలు తెలిపిన అర్జీదారులు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిది



..ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్య పరిష్కారం కావడంపై అశోక్ నగర్ కు చెందిన శేఖర్ నగర్, రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. సదరు అభినందనలు తెలుపుతూ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీ, కరస్పాండెంట్ అంబికా సుబ్బారావు సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వికి లేఖను అందజేశారు. శేఖర్ నగర్ లో శ్రీ వీరమాచనేని కళ్యాణ మండపం రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణకు, ప్రమాధాల నియంత్రణకు, యువత మోటార్ సైకిళ్లతో సవారీలు, స్టంట్లు నివారించడానికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో అర్జీని అందజేశామని సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు అడిగిన వెంటనే 5 రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణకొరకు స్పీడ్ బ్రేకర్లు యుద్ధప్రాతిపధికన ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ, డిఎస్పీలకు తమ అసోషియేషన్ తరపున సమిష్టిగా, ఐక్యంగా ముక్తకంఠంతో ప్రశంసలు, అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అంకితభావం, చిత్తశుద్ధి, సేవాభావం ఉద్యోగధర్మం కలిగిన అధికారులు ఏలూరు లో పనిచేయడం ఏలూరు ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అసోషియేషన్ ప్రెసిడెంట్ కె. ప్రసన్న కూమారి, ప్రెసిడెంట్ ఎస్. సాంబశివరావు, సహాయ కార్యదర్శి అంబికా సుబ్బారావు తెలియజేశారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన వర్మ





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పిఠాపురంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్చరీ. తైక్వాండో. బాక్సింగ్. సమ్మర్ కోచింగ్ క్యాంప్ పిఠాపురం తెలుగుదేశం పార్టీమాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ప్రారంభించారు అనంతరం గత ఏడాది నుంచి సాధించిన పథకాలన్నీ కూడా క్రీడాకారులకు అందజేశారు ఈ ఏడాది కూడా మంచి పథకాల సాధించాలని క్రీడాకారులు దీవించారు, వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోట 2 నుంచి 3 శాతానికి పెంచినందుకు గాను క్రీడాకారులు స్పోర్ట్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు క్రీడాకారులకి స్పోర్ట్స్ రిజర్వేషన్ పెంచడం వలన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు కోచ్ పి లక్ష్మణరావు మాట్లాడుతూ సమర్ కోచింగ్ క్యాంప్ ఈరోజు నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే పద్మనాభం కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అసోసియేషన్ సభ్యులు సోము గోవిందరాజు. కే చిన్నబ్బాయి.పి వేణు. జి శివప్రసాద్.బి వంశీ. సతీష్. పి ఈ టి లు. కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఏగులమ్మ జాతరలో 5వేలు మందికి మజ్జిగ పంపిణీ

ప్రజా భూమి జగ్గంపేట



మండలంలోని కాట్రావులపల్లి లో ఏగులమ్మ ఆలయం వద్దఅఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో 5 వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు.సోమవారం ఆలయం వద్ద తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవతగా కొలిచి కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి ఏగులమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు.గ్రామ ప్రజలతోపాటు తిమ్మాపురం సూరంపాలెం ఎర్రం పాలెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం సభ్యులు
గిడియాల సూరిబాబు, ఆలయ కమిటీ పెద్దలు కాటంరెడ్డి భావనదొర, యడ్లపల్లి రమేష్, మద్దూరి శ్రీను, పెంటపాటి వెంకటేశ్వరరావు, తోలాటి రమేష్, అలజంగి హరి,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.....

# లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా కుట్టు మిషన్లు పంపిణీ.

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం జెడ్ రాగంపేట జాతీయ రహదారి ప్రక్కన ఆదిత్య ఆసుపత్రి వద్ద లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా జగ్గంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆదిత్య ఆసుపత్రి వైద్యాధికారి ఎమ్మెస్ బాలగంగాధరరావు ఆధ్వర్యంలో సోమవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేటలో లయన్స్ క్లబ్ ప్రారంభించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా రెండు నెలల క్రితం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇప్పటికే లయన్స్ క్లబ్ తరఫున పాఠశాల బస్సు షెల్టర్ వంటివి నిర్మించామని సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కొత్త కొండబాబు, కోడూరు శ్రీనివాస్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సుంకర రాంబాబు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం గ్రామానికి చెందిన మాజీ కౌన్సిలర్ సుంకర రాంబాబుని వైయస్సార్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా తాడేపల్లి లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతినిధులు అందరికీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించగా ఆ కార్యక్రమాలలో సుంకర రాంబాబు కూడా పాల్గొన్నారు.

# ఏలేశ్వరం శాఖ గ్రంథాలయం లో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులను గ్రంథాలయ తృతీయ శ్రేణి పాలకుడు కవికొండల సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు.వేసవి కాలం లో విజ్ఞాన తరగతులకు ముఖ్య అతిథులుగా ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మూది నారాయణస్వామి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు, బదిరెడ్డి వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ బాబ్జి, కర్రోడు సత్యనారాయణ, విశ్రాంతి ఉద్యోగులు చెన్నాప్రగడ సత్య గాంధీ, వాస పుల్లయ్య, త్రిమూర్తులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో గెద్దనాపల్లి గ్రామానికి చోటు తెచ్చిన తల్లి, కుమారులు

ప్రజా భూమి కిర్లంపూడి,




కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనావల్లి గ్రామానికి చెందిన విక్టరీ లైఫ్ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ దడాల విక్టర్ బాబు సతీమణి దడాల జాన్సన్ గ్లోరి అయన పెద్ద కుమారుడు దడాల జోషీ రిచర్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు.2024 డిసెంబర్ నెల మొదటి తేదీన లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్,విజయవాడ వ్యవస్థాపకులు పాస్టర్ అగస్టీన్ దండింగి ఆధ్వర్యంలో సంగీత వాయిద్య ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో 18 దేశాల నుంచి 1100 మంది సంగీత కళాకారులు పాల్గొని ఆన్లైన్లో గంటపాటు సరళీ స్వరాలను కీబోర్డుపై ఆలపించి ఆ వీడియోలను ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేసి ఈ ఘనత సాధించారు.1100 మంది పాల్గొనగా 1046 మంది ఈ రికార్డుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో మెట్రోపాలిటన్ మిషన్ చర్చిలో జరిగిన రికార్డు గ్రహీతల సదస్సులో పాస్టర్ దండింగి అగస్టిన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మన గెద్దనాపల్లి గ్రామానికి వరల్డ్ రికార్డ్ స్థాయిలో ఘనత దక్కినట్లు పాస్టర్ దడాల విక్టర్ బాబు గర్వంగా తెలిపారు.

# వేసవి శిక్షణా తరగతుల పోస్టర్ ఆవిష్కరించిన పాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి చైత్ర వర్షిని

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి నిర్వహించబోవు ఉచిత వేసవి శిక్షణా తరగతుల గోడ పత్రికను పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ పాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి చైత్ర వర్షిని పాడ కార్యాలయంలో ఆవిష్కరించారు. గత 20 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి వేసవిలోనూ పేద విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణా తరగతులను నిర్వహించుచున్న సహృదయ మిత్ర మండలి సభ్యులను ఆమె అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని తమ అభ్యసనా




నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మిత్రమండలి అధ్యక్షులు తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం మే 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రెండు వారాలపాటు కొనసాగుతుందని, ఈ శిక్షణా తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్, రైటింగ్ స్కిల్స్, సృజనాత్మక కళలు తదితర అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ అనంతరం ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ఇస్తామని, అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ఉంటాయని, వివరాలకు ఫోన్ నంబర్ 79899 28289, 7794828167 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్, పోతుల శ్రీనివాసు, నేమి శెట్టి గంగబాబు, వరద వీరభద్రరావు, కరుణ కుమార్, తోట నాగేంద్ర ప్రసాద్, వెంకట సత్యనారాయణ, ఈగల త్రిమూర్తులు, పోలా రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠం వేస్తున్నామని గొప్పలు చెప్పడం కాదు....

**నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో కూడా మాట్లాడేందుకు అవకాశం ఎప్పుడు కల్పించడం లేదు....**

**మహిళలంటే అంత చులకనా...**

**ఏలేశ్వరం నగర్ పంచాయతీలో పనిచేస్తున్న మెప్మా సాయికుమార్ వారానికి ఎన్ని రోజులు ఇక్కడ పనిచేస్తున్నారు....**

**మండల కేంద్రమైన ఏలేశ్వరంలో 800 గ్రూపులు అంటే 8 వేల మంది మహిళలందరినీ చూస్తే గాని రుణాలు మంజూరు చేయరా...**

**సాయికుమార్ కి ప్రత్యేక రాజ్యాంగం ఏమైనా రాసారా..**

**12వ వార్డు కౌన్సిలర్ సామంతుల హైమావతి ప్రశ్నలకు జవాబు చెప్పలేని అధికారులు..**





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

మండల కేంద్రమైన ఏలేశ్వరం నగర పంచాయతీ కావడంతో ప్రతి నెల సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని అధికారులు నిర్వహించడం సరామామూలే.. అయితే సోమవారం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండా పాయింట్లుగా 20 అంశాలను కౌన్సిల్ సమావేశంలో తీర్మానానికి ప్రవేశపెట్టగా మూడో వార్డు కౌన్సిలర్ తన ఇంటి ముందు ఎందుకు వీధిలైట్లు వేయలేదు అని ప్రశ్నించినందుకు 18 వ వార్డు అయినా ఎండగొండి నాగబాబు మాట్లాడుతూ నగర పంచాయతీకి రెండు వందల కొత్త లైట్లు మంజూరు కాగా వాటిని ప్రధాన రహదారిలో వేయడం జరిగిందని మీ ఇంటి ముందు కూడా వేసామని తెలపడంతో మా ఇంటి ముందు లేదు కాబట్టే ప్రశ్నించడం జరుగుతుందని వైసిపి కి చెందిన మూడో వార్డు కౌన్సిలర్ జవాబు చెప్పారు. దీనితో నాగబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నగర పంచాయతీలోని 20 వార్డులలో ఎక్కడెక్కడ వీధిలైట్లు వెయ్యాలో తనకు బాధ్యత అప్పచెప్పారని చెప్పడంతో కస్సుమని మూడో వార్డు కౌన్సిలర్ యుద్ధానికి సిద్ధమైనట్లు అయితే మేమెందుకు ప్రజాప్రతినిధులు గా మీరే తీర్మానాలు చేసుకొని మీరే ఆమోదించుకొండని సభ నుండి వాకౌట్ చేయడానికి ప్రయత్నించారు .

ఈ సాధారణ కౌన్సిల్ సమావేశంలో 20 మంది కౌన్సిలర్లు ఉండవలసి ఉండగా వీరిలో వైసీపీకి చెందిన బొదిరెడ్డి గోవిందు వెంకటలక్ష్మి సామంతుల హైమావతి శిడగం త్రివేణి దేగల శేషారత్నం రొట్ట చిట్టి గౌరీ కోరాడ రామలక్ష్మి దేవి ఏడుగురు సభ్యులు ఉండగా టిడిపికి చెందిన కేవలం నలుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు వీరిలో మూది నారాయణస్వామి పెనంద్రా శీను వెంకటరమణ ఎండగొండి నాగబాబు తోపాటు చైర్ పర్సన్ అలమండ సత్యవతి మాత్రమే కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. అధికార పార్టీ మదంతో పెట్రేగిపోయిన ఎండగుండి నాగబాబుని వారించడంలో మూది నారాయణస్వామి వెంకటరమణలు నాగబాబు తరపున మాట్లాడటం జరిగింది. వీరి మధ్య జరిగిన వాగ్వివాదం ఒక దశలో తారాస్థాయికి చేరి తిరిగి చల్లబడ్డారు. అయితే సామంతుల హైమావతి మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో 20 వార్డుల్లో నివాసముంటున్న ఎనిమిది వందల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని అంటే సుమారు 8,000 మంది మహిళలు ప్రతి నెల బ్యాంకుల్లో తమ పొదుపుతో పాటు బ్యాంకుల్లో పొందిన రుణాలను కూడా నెలవారి వాయిదాలతో చెల్లిస్తున్నారని ఈ క్రమంలో మెప్మా శాఖకు చెందిన సాయికుమార్ అనే అధికారి గ్రూపులో రుణాలలో కమిషన్లకు ఆశించి చాలా గ్రూపులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మహిళలంతా తమ ముందు హాజరైతే గాని ఆయన బ్యాంకులకు ఆయా గ్రూపులకు చెందిన మహిళలకు రుణాలను ఇచ్చేందుకు రికమండేషన్ చేయట్లేదని ఆయన ఎన్ని రోజులు ఇక్కడ నివాసం ఉంటున్నారని హైమావతి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటన చేస్తుంది గాని ఏలేశ్వరం నగర్ పంచాయతీని పరిశీలిస్తే ఆ పరిస్థితి ఎక్కడా లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాయికుమార్ కి ప్రత్యేక రాజ్యాంగం గాని ఏర్పాటు చేసిందా అని ప్రశ్నించారు. నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో కూడా మహిళా కౌన్సిలర్లు మాట్లాడడానికి తమ అభిప్రాయాలను గాని తమ సమస్యలను గానీ సమావేశం ముందు ఉంచడానికి కనీసం అవకాశం కూడా కల్పించట్లేదని ఆమె అధికారులను ఈ సందర్భంగా నిలదీశారు. మహిళ అంటే అంత చులకన అని ఒక సందర్భంలో ఆమె ఆందోళనగా మాట్లాడారు. ఆడవారి ముఖం చూస్తే గాని సాయికుమార్ రుణాల మంజూరు చేయడానికి ఉపక్రమిస్తూటం లేదని తమ వద్ద ఎంతమంది మహిళలు సిగ్గు విడిచి చెప్పారన్నారు. డ్వాక్రా గ్రూపు కి సంబంధించి గ్రూపు లీడరు సెక్రటరీ ఉంటే చాలని అందరిని రమ్మని ఆజ్ఞాపించడం సరైన విధానం కాదన్నారు. కొంతమంది మహిళలు ఇంటి నుండి బయటకు రావడానికి సిగ్గుపడతారని లేక కొన్ని పరిస్థితుల్లో వారు బయటకు రావడానికి వీలు లేదని అలాంటి పరిస్థితుల్లో వారు అనగా గ్రూప్ అంతా వస్తేనే గాని రుణాలు మంజూరు చేయమనడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే తాము జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి ఆయనపై ఫిర్యాదు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. దీనిపై కమిషనర్ కే. సత్యనారాయణ మాట్లాడుతూ నగర పంచాయతీలో మెప్మా వేరే డిపార్ట్మెంట్ కి చెందిందని దానిపై అదుపు ఆజ్ఞా తముకు లేదని రెండు రోజులు ఏలేశ్వరం నగర్ పంచాయతీలోనూ మరో రెండు రోజులు రాజమండ్రి లోను ఆయన పని చేయవలసి ఉంటుందని సమావేశానికి తెలిపారు. ఇకపై కౌన్సిల్ సమావేశానికి కూడా ఆయన హాజరయ్యేలా చర్యలు చేపడతామని కమిషనర్ వెల్లడించారు.

ఇది ఇలా ఉండగా ఏలేశ్వరం నగర్ పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్షానికి చెందిన వైసిపి కౌన్సిలర్లు ప్రజలకు సంబంధించిన మంచినీటి సమస్య తో పాటు వీధిలైట్లు ఏర్పాటు మురికి కాలువల పూడికతీత తప్ప మరి ఏ ఇతర అంశాలను తాము మద్దతు తెలపడం లేదని ఈ సందర్భంగా తెలియపరుస్తూ వారు వెలుపలికి వెళ్లి పోవడం జరిగింది. అయితే ఆ సమస్యల తరువాత మిగతా సమస్యలను పరిష్కరించడానికి వచ్చే సమావేశంలో మాట్లాడుకుందాం అంటూ చైర్పర్సన్ అలమండ సత్యవతి సమావేశం ముగిసిందని బయటకు వెళ్లిపోయారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ ఏఈ అనూష టి పి ఓ జెడి ఆనంద్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ శేషు రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజాలు పాల్గొన్నారు.

# కుటుంబ సాధికార సారధుల నియమకాల్లో ప్రతిపాడు నియోజకవర్గ రాష్ట్రంలోనే ఆరో స్థానం

**నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మెట్ల రమణబాబు**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సూచనలతో సోమవారం నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ప్రత్తిపాడు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లతో సమావేశం నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన "కుటుంబ సాధికార సారథులు ( కె ఎస్ ఎస్ )" ల నియామకాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలోను, రాష్ట్రంలో 6 వ స్థానంలోను నిలిచిందని అన్నారు. అందుకు సహకరించిన నాయకులను అభినందిస్తున్నానని తెలిపారు . అలాగే ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా నాయకత్వం లో బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీల నియామకాల్లో చురుగ్గా పాల్గొందామని చెప్పారు . ఈ సమావేశంలో ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి)



ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు సూతి అప్పలరాజు (బూరయ్య) మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు బద్ధి రామారావు నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ళ జగదీష్ , క్లస్టర్ ఇంచార్జ్ లు బద్ధి రమణ , సింహాద్రి పెదబాబు, పల్లా గోపి యూనిట్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ౨౦ ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక

ప్రజా భూమి శంఖవరం,

చదువులమ్మ చెట్టు నీడలో చెట్టాపట్టాలేసుకుని కలసి తిరిగిన ఆ స్నేహితులు ఆదివారం ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు. స్నేహితులంతా ఒకటై స్నేహబంధాన్ని మరింతగా బలపర్చుకొన్నారు.కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యదేవ కళాశాల ఆవరణలో శ్రీ వీర వెంకట సత్యదేవ డిగ్రీ కళాశాలలో 2002-2005 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులంతా 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో అలనాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకొని శ్రీ వీర వెంకట సత్యదేవ ఆవరణలో ఆటపాటలతో ఉల్లాసంగా, ఉత్సహంగా గడిపారు.వివిధ వృత్తుల్లో,ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఒకచోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కనపెట్టి వినోద కార్యక్రమాలు పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలు గుర్తు



చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ముందుగా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రూప్ ఫోటో దిగి తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు.మరొకసారి కలుద్దాం అంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ ఆత్మీయ కలయికకు కృషి చేసిన స్నేహితులును తోటి విద్యార్థులు అభినందించారు.

# ఉగ్రదాడిని అణిచివేయాలి

## -హిందూపురంలో న్యాయవాదుల శాంతి ర్యాలీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పహల్గాం ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని హిందూపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉగ్ర దాడిని నిరసిస్తూ సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం నుండి అధ్యక్షులు వన్నెరప్ప ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నెరప్ప, రామచంద్రప్పలు మాట్లాడుతూ, ఉగ్రవాదులు అభం శుభం తెలియని అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్చర్యలను భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, ఇందాద్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సుదర్శన్, నాగరాజు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సిద్ధూ, శ్రీరాములు, నాగేంద్ర, కృష్ణమూర్తి, రకీబ్ పాల్గొన్నారు.

# ఇద్దరు మైనర్లను కాపాడిన పోలీసులు

## -కృతజ్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సాంకేతిక పరిజ్ఞానానికి తోడు పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి రెండు ప్రాణాలను కాపాడిన సంఘటన హిందూపురంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం జూమాకులపల్లి గ్రామానికి చెందిన పదహారేళ్ల యువతి, పరిగి మండల బీచిగానిపల్లికి చెందిన 20 సంవత్సరాల యువకుడు ఇద్దరు ఎవరికి చెప్పకుండా ఇళ్ల నుండి బయటకు వచ్చేశారు. హేయ్ ఆ కుటుంబ సభ్యులు తమకు తెలిసిన ప్రాంతాల్లో వెతికినఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హిందూపురం కెవి మహేష్ ఆదేశాలతో హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులు, ఎస్సై ముని ప్రతాప్ లను అప్రమత్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఆ ఇరువురు సోమందేపల్లి మండలం వెలగమాకులపల్లి తండా గుట్టలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఎస్సై ముని ప్రతాప్ ఏఎస్ఐ జయరామిరెడ్డి, కానిస్టేబుల్ జహీర్ల తో పాటు సోమందేపల్లికి చేరుకుని అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న సోమందేపల్లి ఎస్సై రమేష్ వారి సిబ్బంది ఏఎస్ఐ మురళీమోహన్ లు తో కలిసి వెలగమాకులపల్లి తండా గుట్ట వద్దకు చేరుకొని గుట్టపైనున్న ఇద్దరు మైనర్లను తమ వెంట తీసుకువచ్చారు. వారిద్దరిని హిందూపురం రూరల్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయా కుటుంబాలకు వారిని అప్పగించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రెండు ప్రాణాలు కాపాడిన సిఐ, ఎస్సై తదితర సిబ్బందిని డి.ఎస్.పి కెవి మహేష్ అభినందించారు. తమ పిల్లల ప్రాణాలు కాపాడి అప్పగించడం పట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

## -హిందూపురంలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. హిందూపురం రూరల్ పరిధిలోని లేపాక్షి మండలం తిలక్ నగర్ కాలనీలో సీఐ , జనార్ధన్ ఎస్సై ,పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు రౌడీ షీటర్లు , ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయించే నివాసాలను తనిఖీలు చేశారు. అనంతరంఅనుమానాస్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రహదారి భద్రత, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్ల జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు.

# సెలవుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణ కన్వీనర్ అఫ్రిద్, కో కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేఖంగా వేసవి సెలవుల్లో ఇలాంటి అనుమతులు లేకుండా పలు ప్రైవేటు , కార్పొరేటు విద్యా సంస్థలు ప్రచారాలు నిర్వహిస్తున్నాయన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ పలు విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నారని, తద్వారా అడ్మిషన్లు చేసుకోవడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రభుత్వ విద్యా సంస్థలు మూత పడే పరిస్థితులు ఉంటాయన్నారు. వెంటనే ఇలాంటి వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాంటి విద్యా సంస్థలు గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. లేని పక్షంలో అలాంటి విద్యా సంస్థలు ఎదుట ప్రత్యక్ష ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో "వినియోగదారుల సమాచార కేంద్రం" ఏర్పాటు చేయండి

## -జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్ విజ్ఞప్తి

ప్రజాభూమి, అనంతపురము



శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో "వినియోగదారుల సమాచార కేంద్రాన్ని" ఏర్పాటు చేయండని జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన కొత్త జిల్లాల్లో వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ చేతన్ ను మెమోరాండం ద్వారా కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కొత్త జిల్లాల్లో ఇప్పటికే వినియోగదారుల సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినందున, ఆయా జిల్లాల్లో వినియోగదారులకు ఏదైనా సమస్య వచ్చినట్లయితే సమాచార కేంద్రంలో తగిన సలహాలు, సూచనలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. తద్వారా జిల్లాల్లో వినియోగదారులు నష్ట పోకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని, కనుక శ్రీ సత్యసాయి జిల్లాలో వినియోగదారుల సౌకర్యార్థం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరామన్నారు.

# పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం -మౌలిక వస్తువుల కల్పనకు ప్రాధాన్యత

## -ధర్మపురం వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వార్డు పర్యటనలో భాగంగా ధర్మపురం వార్డులో ఆయన పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సమస్య పరిష్కరించాలని, రహదారులు వేయించాలని, మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధిదీపాలు వెలిగించాలని తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ వాసులందరికీ మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ధర్మపురం రోడ్డు లో వీధి దీపాల స్తంభాలకు క్రొత్తగా వైర్ వేయించి, వాటికి క్రొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నూతనంగా రహదారులు, మురికి కాలువల ఏర్పాటుకు త్వరతగతిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో హిందూపురం పట్టణాన్ని సుందర ముగా తీర్చిదిద్దు తామని, ఎందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏం.ఈ. మోహన్, ఇంచార్జ్ డి.ఈ.ఈ. ఆనందరాజు, ఏ.ఈ. జనార్ధన్, టీడీపీ నాయకులు మోదా శివ, తిరుపతయ్య, అశ్వర్థ నారాయణ, షబ్బీర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించే విధంగా బాలయ్యకు సన్మానం -కలిసి రావాలని అందరికీ టిడిపి నేతల ఆహ్వానం

## -విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం శాసనసభ్యులు, సినీ నటులు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు అందుకుంటున్న నేపథ్యంలో మే 4న హిందూపురం పట్టణంలో తెలుగుజాతి గర్వించే విధంగా బాలకృష్ణకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సన్మాన సభకు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి ఇతర పార్టీ నాయకులు కలిసి వస్తే రాజకీయాలకు అతీతంగా బాలకృష్ణను ఘనంగా సత్కరిద్దామని అందరిని ఆహ్వానించారు. బాలకృష్ణకు పౌర సన్మానం నేపథ్యంలో సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్, పార్టీ రూరల్ కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి, బేవినహళ్లి ఆనంద్ కుమార్ లు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం నియోజకవర్గానికే గర్వ కారణమన్నారు. అందుకోసమే నియోజకవర్గం టిడిపి నాయకులు అందరూ కలిసి బాలయ్య పై ఉన్న అభిమానంతో సొంత డబ్బులతో బాలకృష్ణను ఘనంగా సన్మానించాలని నిర్ణయించామన్నారు. ఈ సన్మానం కోసం ఎక్కడ కూడా వసూళ్లకు పాల్పడలేదన్నారు. వసూళ్లు చేసి కార్యక్రమాలు చేసే స్థాయికి టిడిపి నాయకులు దిగజారలేదన్నారు. అయితే ఒక పత్రిక ఆధారాలు లేకుండా నిరాధారంగా వసూళ్లు చేసి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని రాయడం బాధాకరంగా ఉందన్నారు. దీనిపై ఆ పత్రికకు న్యాయపరంగా నోటీసులు ఇవ్వడంతో పాటు పరువు నష్టదావ వేయడానికి వెనకాడమన్నారు. పత్రికలు ప్రజా చైతన్యం కలిగించే వార్తలను రాస్తే తామందారం హర్షిస్తామన్నారు. బాలకృష్ణను ఒక టిడిపి ఎమ్మెల్యేగా కాకుండా ప్రపంచమే గర్వించదగ్గ సినీ నటులుగా గుర్తించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి ప్రతిపక్షంలో ఉన్న వైసిపి తో పాటు ఇతర పార్టీ నాయకులు అందరూ హాజరైతే రాజకీయాలకు అతీతంగా పౌర సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రావాలని ప్రతిపక్షాలను ఆహ్వానించారు. ఈ సమావేశంలో పూలకుంట సర్పంచ్ మంజునాథ్, టిడిపి నాయకులు రాము, ఆదినారాయణ, పరిమళ, శివశంకర్, ఇందాద్, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఎలుకల దాడి మీద చర్యలుతప్పవు : ఎమ్మెల్యే దగ్గుపాటి

**కేఎస్ఎన్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**తాగునీటి సమస్యపై వెంటనే స్పందన..కుకింగ్ రూమ్ లో అపరిశుభ్రతపై ఆగ్రహం**

**మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారిస్తామని హామీ**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





స్థానిక నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటనపై విచారణ జరుగుతోందని, ఇందులో బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతి గృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్ లో 20 మంది వరకు విద్యార్థులు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల సడన్ విజిట్స్ ఉంటాయని, ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించమని.. 2014 నుంచి 2019 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని, గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారని.. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం భాష, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, జనసేన నగర కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణస్వామి, జస్వంత్ వ్యాస్, సికిందర్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాజెక్టులకు భూ బదలాయింపు చేపట్టాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము




జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూ బదలాయింపు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో విండ్ పవర్ ప్రాజెక్టులు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, తదితర ప్రాజెక్టులకు సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టు, ఏపీ జెన్కో, రిలయన్స్ బయోగ్యాస్, ఎంఎస్ఎంఈ పార్కులు, డంపింగ్ యార్డ్, కమ్యూనిటీ భవనాలు, 4జి మొబైల్, డిఎల్డిఓ కార్యాలయం, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ బదలాయింపు, భూమి అప్పగింతకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలను వెంటనే పంపాలని ఆదేశించారు. విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు తహసిల్దార్లు జాయింట్ తనిఖీ చేసి ల్యాండ్ ఫిజిబిలిటీ రిపోర్ట్ వెంటనే అందజేయాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు ప్రాధాన్యతగా భూపదలాయింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్-544డి, 150ఏ, 426, తదితర రహదారులకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా రహదాలకు సంబంధించి భూసేకరణ పెండింగ్ లేకుండా వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, టెక్నికల్ మేనేజర్ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్యకు పద్మభూషణ్ -హిందూపురంలో టిడిపి సంబరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ప్రముఖ సినీ కథానాయకులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన విషయం విదితమే. సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో స్థానిక నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంతో సందడి చేస్తూ కేరింతల కొడుకు బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ, అసమాన నటనాచాతుర్యం తో తెలుగు ప్రేక్షకులను మెప్పించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న బాలయ్య కేంద్ర ప్రభుత్వం చే పద్మభూషణ్ అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. హిందూపురం నియోజకవర్గం తరఫున బాలయ్య కు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ పరిశ్రమలో గత ఐదు దశాబ్దాలుగా నటనలో అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం బాలకృష్ణ ను పద్మభూషణ్ అవార్డు కుఎంపిక చేసిందని తెలియజేశారు. అటు సినీ రాజకీయ రంగాల్లో ద్విపాత్రాభినయం చేస్తూ అన్ని వర్గాల ప్రజలను మెప్పిస్తున్నారన్నారు. హిందూపురం నియోజకవర్గం దేశంలోనే ఆదర్శవంతంగా నిలిపేందుకు బాలయ్య చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

ప్రజాభూమి



## 39వ మే డే ని జయప్రదం చేయండి :ఏఐటీయూసీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




మే 1వ తేదీన పోరుమామిళ్ల పట్టణంలో జరగబోయే 139వ మేడే కార్యక్రమంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు పీరయ్య , మండల సహాయ కార్యదర్శి కేశవ లు ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలుచుకుని కార్మికులు ప్రాణాలు అర్పించి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాడటం సరైనది కాదన్నారు. ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి,వారు ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుడు వ్యతిరేకించాలని అన్నారు. అలాగే ఈ మేడే కార్యక్రమానికి ఆటో , హమాలి, తోపుడు బండ్లు, పంచాయతీ వర్కర్లు, ఆశ ,అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సివిల్ సప్లై హమాలీ, భవన నిర్మాణం , విద్యుత్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సుధాకర్, సుబ్బు, కాశీం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ అభిషేక్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

### - వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన వైస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి

ప్రజా భూమి తొండూరు



తొండూరు మండల కేంద్రంలో డి వి శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ముఖ్య అతిథిగా అభిషేక్ రెడ్డి సతీమణి వైఎస్ సౌఖ్య రెడ్డి కేక్ కటింగ్ చేసిన అనంతరం మాట్లాడుతూ.... అభిషేక్ రెడ్డి కి ప్రజలు అంటే ప్రాణం అని ఆయన చివరి క్షణం వరకు ప్రజాసేవ ఊపిరిగా సేవలు అందించడం జరిగింది అని పేర్కొన్నారు. తర్వాత డి వి శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ...అభిషేక్ రెడ్డి కొద్ది రోజులే మనతో ఉన్నా ప్రజా సేవ మాత్రం అమోఘం అద్వితీయం అని ఆయన పేర్కొన్నారు, అలాగే ఆయన జన్మదినాన్ని స్మరించుకుంటూ ప్రజాసేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈరోజు వికలాంగులకు నిత్యావసర సరుకులను పంపిణి చెయ్యాలని వారి ఆశయాలను కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయండి

### - బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు

ప్రజాభూమి, వేంపల్లె



క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. సోమవారం విజయవాడలోని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ లు ఎమ్మెల్సీని సత్కరించారు. దేశ ప్రయోజనాలను, వికసిత భారత్ ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ సూచించారన్నారు. ఏపి రాజధాని అమరావతి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేసినట్లు వారన్నారు. అలాగే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఈ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్సీ తెలిపారన్నారు.

## క్రీడలతో తమ గుర్తింపు సాధించాలి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



క్రీడలతో యువత తమ గుర్తింపు సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో వేంపల్లె ప్రీమియర్ లీగ్– 4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, దీంతో మానసిక ఒత్తిడి, క్రమశిక్షణ, అంకిత భావం పెరుగుతాయని చెప్పారు. అలాగే క్రీడలతో తమ ప్రతిభను చూపాలని కోరారు. ఈ ప్రీమియర్ లీగ్ పోటీల్లో పది జట్లు పాల్గొనేందుకు వచ్చాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ ప్రైజ్ మనీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, మడక శ్రీను, పీరా సాహెబ్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ గల విద్యార్థి ఉత్తమ పౌరుడి గా ఉన్నత శిఖరాలకు చేరుతారు

### .ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి

### ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి అని విద్యార్థి దశ నుండే ఎవరైతే క్రమశిక్షణ కలిగి ఉంటారో ఆ విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో పేర్కొన్నారు. గత నెల రోజులుగా స్నేహిత అమృత హస్తం సేవా సమి తి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాల కొరకు స్థానిక సత్రం బడిలో నిర్వహించిన ఉచిత కోచింగ్ కార్యక్రమం సోమవా రం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలు గా గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థులు కూడా పోటీ పరీక్షల పట్ల, ఉన్నత చదువు అభ్యసించేందుకు ఆసక్తి పెంచేలా ఈ ఉచిత కోచింగ్ ఎంతగానో దోహదపడిందని , ఈ కార్యక్రమం చేపడుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు అభినందనీయమని అన్నారు. అలాగే స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్యం, పర్యావరణ మరియు సామాజిక సేవా కార్యక్రమా లను ఆయన కొనియాడారు. లింగాల మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ పాలీసెట్ లో విద్యార్థులు పొందే ర్యాంక్ వారి భవిష్యత్తు విజయాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అనంతరం మాక్ పాలీసెట్ (నమూనా పరీక్షల) లలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విజేతలైన బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సుందరేస్వర్, దుర్గా నాగేంద్ర నంది వర్ధన్ రెడ్డి, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీ య సహాన్, శ్రావణి యామిని లకు సారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, వెంకట నారాయణ,కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, విజయానందన్ రెడ్డి,శివ గంగాధర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షు లు రాజు ల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నిషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సూచనతో డొక్కా సీతమ్మ భోజన పథకం పేరు చరితార్థం

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




ఆంధ్రప్రదేశ్ లో అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ ఒక గొప్ప మహిళా గా పిలువబడుతోందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ గోదావరి జిల్లాల్లో పేదలు, ప్రయాణీకులకు ఆహారాన్ని అందించేయడంలో తన జీవితమంతా గడిపిందని అన్నారు. సీతమ్మ చదువు లేని సాధారణ స్త్రీ అని చెప్పారు. అన్న మో రామచంద్ర అన్న వారి ఆకలి తీర్చిన మహా ఇళ్ళాలు అని కొనియాడారు. ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా, అతిథి దేవోభవ అన్న పదానికి ఉదాహరణగా నిలిచిన వ్యక్తి డొక్కా సీతమ్మ కీర్తి పతాకను ఆంధ్ర దేశం నుంచి ఇంగ్లాండు వరకు వ్యాపింప జేసీ మాతృ ప్రేమను అతిథులకు పంచి జీవితాన్ని చరితార్థం చేసుకున్న అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో భోజనం పెట్టే కార్యక్రమానికి ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్కా సీతమ్మ భోజన పథకం అని పెట్టి ఆమెను గౌరవించారని దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సభ్యులు రమణయ్య, నారాయణ, చెన్నకృష్ణా రెడ్డి, క్రిష్ణ, రామాంజనేయులు, వీర మహిళ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత పాదాలకు పాలాభిషేకం- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్

ప్రజాభూమి, వేంపల్లె






అఖిల భారత పెనుగొండ శ్రీవాసవిమాత పాదాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సత్యసాయి జిల్లా పెనుగొండ ప్రాంతం నుంచి విచ్చేసిన శ్రీ వాసవి మాత ఉత్సవ అమ్మవారు, అమ్మవారి పాదుకలకు వేద మంత్రోచ్ఛరణ, భక్తి శ్రద్ధలతో పాలాభిషేకం చేశారు. ఉత్సవ అమ్మవారికి మంగళ వాయిద్యాలు, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. అర్చకుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో పాలాభిషేకం అనంతరం పాదుకలను పుష్పాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారి పారాయణం, లలితసహస్ర నామాలు పటించారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు ఒడిబియ్యం పోశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గాయపడిన , మండల కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన జిల్లా టీడీపీ కార్యదర్శి , జయ రామి రెడ్డి

ప్రజాభూమి ,వేముల



ఇటీవల జారి కింద పడిన ప్రమాదంలో గాయపడిన వేముల మండలం టీడీపీ కన్వీనర్ చిట్టిబోయిన బ్రహ్మయ్య ను జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కాలు జారి కింద పడిన ప్రమాదంలో కుడికాలు పాదం వద్ద నరం తెగడంతో కడప హాస్పిటల్ లో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వేలూరు స్విమ్స్ ఆసుపత్రిలో రెండు నెలలు చికిత్స పొందారు. అనంతరం తన స్వగ్రామం అయిన కొత్త పల్లె కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సింగారెడ్డి జయరామిరెడ్డి, బొగ్గుల భాస్కర్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని వారు సూచించారు. తొందరగా కోలుకొని తిరిగి మీ సేవలు టిడిపి పార్టీకి అందించాలని వారు తెలిపారు. కన్వీనర్ బ్రహ్మయ్య ను పరామర్శించిన వారిలో వేంపల్లి టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, మహేష్, వేమనరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు ఊటుకూరు లో ఉద్యాన సమ్మేళనం

ప్రజాభూమి, పులివెందుల



ఉద్యాన పంటల పై రైతుల్లో అవగాహన కల్పించేం దుకు ఉద్యాన శాఖ వైయస్సార్ కడప జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన మంగళవారం నాడు కడప టౌన్ రాయచోటి రోడ్డు పరిధిలో మాధవి కన్వెన్షన్ సెంటర్ లో ఉద్యాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రా రెడ్డి సోమవారం తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్తలతో పంట సాగుపై ప్రసంగాలు, ఉద్యాన రంగంలో ఉన్న వివిధ నిష్ణాతులచే ప్రసంగాలు, ఆధునిక సాంకేతి కతపై ప్రసంగాలు రైతులు,వ్యాపారస్తులు, ఎగుమ తి దారులచే మార్కెటింగ్ అనుసందానం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉద్యాన రంగంలో నూతన సాంకేతిక,రైతులు ఎదుర్కొంటు న్న సవాళ్లు వాతావరణ మార్పులు, మార్కెటింగ్ అంశాలపై ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు. రైతులను శక్తిమంతులు చేయడం సుసంపన్నులు చేయడం అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకి రైతులు హాజరై సదవకాశన్ని వినియో గించుకోవాలని కోరారు.

## ప్రైవేటు పాటశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు: కరపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ లు

ప్రజాభూమి, పులివెందుల



2025–26 అకడెమిక్ సంవత్సారానికి సంబంధించి ప్రైవేటు పాటశాలల్లో ఆర్టీఇ 2009 ప్రకారం 12(1)(సి) క్రింద ప్రవేశాలు పొందడానికి దరఖాస్తులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని ఏంఈఒ 1 చంద్రశేఖర రావు,ఎంఈఓ 2 రామానాయుడు తెలిపారు. సోమవారం స్థానిక ఎంఈఓ కార్యాల యం వద్ద వారు కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు 12(1)(సి) క్రింద కేటాయించడం జరిగింద న్నారు.కేవలం ఇదు సంవత్సారాలు వయస్సు నిండిన ఒకటవ తరగతి చేరబోయే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.పాఠశాలల్లో ప్రవేశా నికి 31-03-2025 నాటికీ 5 సంవత్సారములు నిండి వుండాలన్నారు. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 01-06-2025 నాటికి 5 సంవత్సరము లు నిండి వుండాలన్నారు. తల్లిదండ్రులు గమనించి ఒకటవ తరగతి లో చేరే విద్యార్థులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నివాసం నుండి ఒక కిలోమీటర్ దూరం లో వున్న ప్రైవేటు పాఠశాలకు మాత్రమే దరఖాస్తు చేయాలని సూచించారు. వీరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ తరువాత మూడు కిలోమీటర్లు లోపల ఉన్నవారిని కూడా పరిశీలి స్తారని తెలిపారు. ఆర్ఫన్, హెచ్ఐవి, ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొంటున్న వారికీ 5శాతం, ఎస్ సి లకు 10శాతం, ఎస్టీలకు 4శాతం, వీకర్ సెక్షన్స్, ఇతరులకు 6శాతం సీట్లు లభిస్తాయన్నారు. ఎంపిక రాష్ట్ర స్తాయిలో ఉంటుందన్నారు. ఈ నెల 19వ తేదీనుండి 26వ తేదీ వరకు ప్రైవేటు అన్ ఎయిడె డ్ పాఠశాలలు అన్ని కూడా రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు . ఈ నెల 28వ తేది నుండి వచ్చేనెల మే 15వ తేదీ వరకు విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మే నెల 16 వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయం,వార్డ్ సచివాలయం ల వద్ద వున్న డేటా తో పోల్చుకొని అడ్మిషన్స్ ఇస్తారని తెలిపారు .మే నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మొదటి రౌండ్ అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. మొదటి రౌండ్ అడ్మిషన్స్ ను బట్టి రెండవ రౌండ్ అడ్మిషన్స్ ఉంటాయని తెలిపారు. దరఖాస్తు చేయ డానికి ఆధార్ కార్డు,ఓ టరు గుర్తింపు కార్డు, ఎలక్ట్రి సిటీ బిల్, టెలిఫోన్ బిల్, వాటర్ బిల్,ఇంటిపన్ను రశీదు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, తహసిల్దార్ నుండి జారీ చేసిన సర్టిఫికేట్, తదితర వాటిలో ఎదో ఒకటి తప్పనిసరిగా వుండాలన్నారు. సందేహా లకు 18004258599 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకశాఖ మంత్రిని కలిసిన జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ పర్యాటక శాఖ, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కడప జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువతో సత్కరించి కలియుగ దైవంవెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేసి పలు విషయాలు చర్చించారు. అనంత రం ఆయన పులివెందుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాకు సత్కారం

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందులకు చెందిన హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాకు శాలువతో సత్కారం చేశారు. సోమవారం హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాను వేంపల్లె మండల మైనార్టీ కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ గా మహబూబ్ బాషా ఎన్నికైనందుకు సయ్యద్ పీరా సాహెబ్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీలకు కూడ సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవుల్లో పులివెందులకు చెందిన మహబూబ్ బాషా కు హజ్ హౌస్ కమిటీలో స్థానం కల్పించడం సంతోషంగా ఉందని మైనార్టీ మండల కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ తెలిపారు. కష్ట కాలంలో పార్టీ కోసం కృషి చేసిన వారికి సముచిత స్థానం ఉంటుందనే దానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ద్వారా ముస్లిం మైనార్టీ సోదరులు హజ్ చేసేందుకు కృషి చేయాలని కోరారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలోని గరండాల్ బ్రిడ్జి వద్ద పడి ఉన్న వ్యక్తిని రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ వ్యక్తి సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడిని ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం తాహసిల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె చిరంజీవిని వారి కార్యాలయంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్డమాని శ్రీనివాస్ మరియు ఉపాధ్యక్షులు చేగిరెడ్డి రామచంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శులు అంగిరేకుల శ్రీనివాసులు యాదవ్ ఆకుల శ్రీహర్ష తదితరులు కలిసి గ్రీవెన్స్ లో దరఖాస్తు ఇవ్వడం జరిగినది ప్రస్తుత ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నకు కేటాయించబడిన స్థలము మరియు అందులోని భవనము యావత్తు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ చేయవలసిందిగా వన్ బి అడంగల్ జారీ చేయవలసిందిగా కోరుచు దరఖాస్తును సమర్పించారు. ఇందుకు స్పందించిన తాసిల్దార్ రికార్డుల ప్రకారం చర్యలు వెంటనే తీసుకొనగలనని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు

## అనాథ బ్రాహ్మణుడికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన పివి కృష్ణారావు



ప్రజాభూమి మార్కాపురం

నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మానవత్వం చాటుకున్నారు. అనాద బ్రాహ్మణుడికి అంతిమ సంస్కారం నిర్వహించి ధర్మానికి అండగా నిలిచారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు నాలుగు రోజుల క్రితం దరిమడుగు గ్రామంలో హైవే రోడ్డు ప్రక్కన ఒక అనాథ వ్యక్తి చనిపోయాడు. పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న మృతుని సోదరుడు మార్కాపురం చేరుకున్నాడు. పేదరికంలో ఉన్న బ్రాహ్మణ కుటుంబం అని, దహన సంస్కారాలు చేసే శక్తి లేదని అతను పోలీసులకు తెలుపగా, పోలీసులు బీజేపీ నాయకులు కృష్ణారావు కి సమాచారం ఇచ్చారు. ఆదివారం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం పోలీసు వారి సూచన మేరకు ఆ శవాన్ని మార్కాపురం జిల్లా వైద్యశాల నుండి తీసుకుని హిందూ స్మశాన వాటికకు తీసుకొని వచ్చి దహన సంస్కారాలను బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు తో పాటుగా బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు చలువాది మురళి, ఎస్సీ సెల్ నాయకులు లింగాల నాగరాజు పాల్గొన్నారు.

## పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సయ్యద్ ఆలీ జహీర్ ఎన్నిక.



ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం స్థానికకోర్టుప్రాంగణంలో ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి.మొత్తం 138 మంది ఈ ఎన్నికల్లోతమఓటుహక్కును వినియోగించుకోగా ఇందులో 3ఓట్లు మురిగిపోయాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులైన కె. శ్రీనివాస చౌదరి, సయ్యద్ అలీ జహీర్ లు ఇద్దరు పోటీ పడగా జహీర్ కు 83 ఓట్లు రాగా, శ్రీనివాస చౌదరికి 52 ఓట్లు లభించాయి.దీంతో 31 ఓట్ల ఆధిక్యంతో అలీ జహీర్ విజయం సాధించారు.కార్యదర్శి పదవికి వై. అనిల్ కుమార్,నాగేంద్ర రాజు లు పోటీ పడగా కేవలం 4 ఓట్ల తేడాతో నాగేంద్ర గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రవీంద్రనాథ్,జాయింట్ సెక్రటరీగా జవ్వాజి మధు సుధన్ రెడ్డి, కోశాధికారి గా డి జె. స్టాలిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా బత్తుల వేణు గోపాల్, పైడిమర్రి రామచంద్ర లు వ్యవహరించారు.ఈ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని పలువురు న్యాయవాదులు అభినందించారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల క్యాండిల్ ర్యాలీ



ప్రజాభూమి మార్కాపురం

.కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ నిరసనగా మార్కాపురం పట్టణంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు పట్టణంలోని జై జవాన్ స్థూపం నుండి గడియార స్తంభం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి స్థానిక కోర్ట్ సెంటర్ నందుమానవ హారంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉగ్రవాదులను వెంటనే ఎదుర్కొనేందుకు ఆర్మీ సైన్యం సిద్ధంగా ఉండాలని ఇలాంటి ఉగ్రవాదుల చర్యలకు ప్రతిఘటించి అడ్డుకట్ట వేయాలని వారి సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో. రిటైర్డ్ ఆర్మీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, జనరల్ సెక్రటరీ శేష సాయి, అరికట్ల వెంకటనారాయణ రెడ్డి, మరియు యూనియన్ నాయకులు మాజీ సైనికులు,రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఏకాగ్రత అవసరం ..!

## రామకృష్ణ మిషన్ సమ్మర్ క్యాంప్ సంస్కార శిబిరం 2025 ప్రారంభోత్సవం లో డీఎస్పీ బాలిరెడ్డి..



ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)

తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమం నిర్వహించిన సంస్కార శిబిరం 2025 సమ్మర్ క్యాంపు సోమవారం వివేకానంద సభ ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ డిఎస్పీ జి. బాలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత అవసరం అని, దానికి యోగా చేయాల్సి ఉంటుందని అన్నారు. వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాల వల్ల వ్యక్తిత్వ వికాసం పొందవచ్చునని తెలిపారు. వీటి ద్వారా కొన్ని సమస్యలను తమకు తాముగా పరిష్కరించుకునే విజ్ఞానం పెంచుకోవచ్చునని అన్నారు. ఏది జరిగినా మన మంచికే అనే స్వభావాన్ని కలిగి ఉండాలని చెబుతూ నీతి కథలను ఉదహరించారు. భారతీయ విద్యాభవన్ శ్రీవేంకటేశ్వర విద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఈ శిబిరాలకు హాజరైన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లారని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ విలువలు అందించాలని రామకృష్ణ మిషన్ ప్రయత్నిస్తోందని కొనియాడారు. రామకృష్ణ మిషన్ పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి సుకృతానంద జి మహరాజ్ మాట్లాడుతూ మిషన్ ను 1897 మే 1న ప్రారంభించారని తెలిపారు. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిని కలుగ జేశారని తెలిపారు.2015 నుంచి వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత దేశం గురు స్థానంలో ఉండాలని స్వామి వివేకానంద చెప్పినట్టు గుర్తు చేశారు. వేదాలలో మన సంస్కృతి గురించి ఉందని అన్నారు. ఏకాగ్రత ద్వారా లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ స్వామీజీ లు, వేసవి శిబిరంలో పాల్గొనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయండి. ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలి.

### పశ్చిమ ప్రకాశంలో కరవును నివారించండి. డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ కు వారధి కార్యక్రమంల వినతి పత్రాన్ని అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి

నిరంతరం కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని కోరుతూ ఏపీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ ను సోమవారం బీజేపీ కార్యాలయంలో వారధి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి కలసి వినతి పత్రం అందజేశారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ మంజూరు రాకపోవడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. వీరికి తక్షణమే ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.అనేక దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, మరోవైపు పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు అనేక ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితేనే ఈ



ప్రాంతానికి.న్యాయంజరుగుతుందని ఆయన అన్నారు.పెద్దారవీడు మండలం సుంకేసుల, కలనూతల తదితర గ్రామాలలో వెయ్యి అడుగులకు పైగా బోరు వేసినప్పటికీ నీరు రావడం లేదంటే భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో ఏ స్థాయిలో అడుగంటి పోయాయో దీన్నిబట్టిస్పష్టంగాఅర్థమవుతుందని ఆయన అన్నారు. నిర్మాణ పనులు పూర్తికాకుండానే కేవలం ఎన్నికల్లో ఓట్ల రూపంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకే నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నానని చెప్పి ఈ ప్రాంత ప్రజలను నిట్ట నిలువున మోసం చేశారని ఆయన అన్నారు.

ప్రాజెక్టు పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందడంతో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 32 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన గుర్తు చేశారు.తక్కువ నిధులతో ఎక్కువ ప్రయోజనం పొందే ప్రాజెక్టు నిర్మాణం ఏదైనా దేశంలో ఉందా అని అంటే అది ఒక్క వెలిగొండ ప్రాజెక్టు మాత్రమేనని ఆయన అన్నారు.దుర్భిక్షానికి మారుపేరుగా ఉన్న పశ్చిమ ప్రకాశం మరికొన్ని సంవత్సరాలలో ఎడారి ప్రాంతంగా మారనుందని శాటిలైట్ ఉపగ్రహాల ద్వారా సంబంధిత శాఖలకు సమాచారం కూడా అందిందని ఆయన అన్నారు.అలాగే పశ్చిమ ప్రకాశంలో వర్షాభావపరిస్థితులునెలకొనడంతో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉందని, దీని ఫలితంగా బాల్య దశలోనే పిల్లలకు వృద్ధాప్య ఛాయలు కనిపిస్తుండడం ఆందోళన కలిగించే విషయమని ఆయన అన్నారు. కావున ఇప్పటికైనా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు అవసరమైన మేరకు నిధులను కేటాయించి, ప్రాజెక్టు పూర్తిచేసి ప్రజలను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ను కోరారు.ఈసందర్భంగా డాక్టర్ ఏలూరు ఇచ్చిన వినతి పత్రాన్నిక్షుణ్ణంగాఅధ్యయనం చేసిన మంత్రి సత్య కుమార్ స్పందిస్తూ పశ్చిమ ప్రకాశంలో అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు నిర్మాణం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులనుమంజూరుచేయించేందుకుకృషిచేస్తాననిహామీఇచ్చారు.బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వారధి కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, ప్రధాన కార్యదర్శులు బిట్రా శివ నారాయణ, దయాకర్రెడ్డి, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం 17వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పుట్రాయునిపేట గ్రామంలో వెలిసిన శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 17 వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. మంగళవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచ న, నవగ్రహ ఆరాధన, ప్రధాన దేవత కలశ స్థాపన, మూలవిరాట్ ఉత్సవమూర్తులకు పంచామృతా భిషేకం, పుష్ప,ఆభరణ అలంకరణ, మహా మంగళ హారతి , నైవేద్యం,మహా మంగళహారతి కార్యక్రమా లను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సోమేపల్లి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 గంటల నుండి 11 లోపల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వ ర స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు ఆయన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులు తప్పక విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమము లు,అభిషేక కళ్యాణ మహోత్సవమును తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి, చంద్రగిరి: తిరుపతి రూరల్





నియోజకవర్గ పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీకార్యాలయంలో చంద్రగిరిమండలానికి సంబంధించిన వారికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పార్టీలకు అతీతంగా అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు.వాటిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి , ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు పల్లి లేని సుబ్రహ్మణ్యం నాయుడు,రమేష్ రెడ్డి,గౌస్ బాషా,తులసి రెడ్డి,ధనంజయ రెడ్డి,గ్యాస్ నాగరాజ,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు పల్లి లేని సుబ్రహ్మణ్యం నాయుడు,రమేష్ రెడ్డి,గౌస్ బాషా,తులసి రెడ్డి,ధనంజయ రెడ్డి,గ్యాస్ నాగరాజ,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## డా"బి ఆర్ అంబేద్కర్మహా గురుకులం రెసిడెన్సియల్ స్కూల్ ను ఎమ్మెల్యేపర్యవేక్షణ

### రెవిన్యూ భూసమస్యల పై మీడియా సమావేశం లో పాల్గొన్న యం యల్ ఏ సుధాకర్ యాదవ్ మరియు బద్వేల్ ఆర్ డి ఓ మరియు స్పెషల్ ఆఫీసర్స్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండలం కేంద్రం లోని తొట్లపల్లె గ్రామం పరిసర ప్రాంతం నందు నిర్మించినటువంటి డా " బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం రెసిడెన్సీ యల్ స్కూల్ భవనంను జిల్లా సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, స్కూల్ సిబ్బంది మరియు మండల వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి అడ్మిషన్స్ ప్రారంభించుటకు మిగిలిన పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించి, పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసేదానికి తమ వంతు సహకారం అందిస్తామని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి మే నెల 15 నాటికీ పనులను క్లియర్ చేయాలి అని మరియు ఎలక్రిక్ వర్క్ త్వరగా పూర్తి చేయాలని యే అవసరం వచ్చిన తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినా మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్.మరియు బ్రహ్మంగారి మఠం రెవిన్యూ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొనిన యం యల్ ఏ సుధాకర్ యాదవ్ మరియు ఆర్ డి ఓ, స్పెషల్ ఆఫీసర్స్, మరియు సంభందిత అధికారులు,పాల్గొన్నారు. ఈ సమావేశం లొ యం యల్ ఏ మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలం లొ రిసర్వే చేసిన భూములు మరియు



సర్వే చేయాల్సిన భూములను పరిశీలించి రికార్డు వెరిఫికేషన్ చేసి అనదికారంగా ఆన్లైన్ చేసిన భూములను గ్రామగ్రామాన భూములు లేని పేద వారికీ పంచాలని మరియు ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించగలరు వర్క్ఈ భూసమస్య పరిస్కారం కోసం ఆర్ డి ఓ మరియు స్పెషల్ ఆఫీసర్ ను కలెక్టర్ నియమించారని అని తెలిపారు. మరియు మఠం మండలానికి నవోదయ స్కూల్ శాంక్షన్ అయినది అని మల్లేపల్లె సబ్ స్టేషన్ ఎదురుగా వున్న స్థలాన్ని పరిశీలించిన ఆర్ డి ఓ,యం ఆర్ ఓ,మరియు స్పెషల్ ఆఫీసర్స్ యం యల్ ఏ ఆధ్వర్యంలో పరిశీలించి అక్కడ స్కూల్ కు అవసరమైన భూమిని త్వరగా నవోదయ స్కూల్ నిర్మాణానికి చూపించాలని కోరారు. ముందుగ మఠం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదలు మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలజీ మరియు మఠం పీఠధిపతి సంతతి వారు మరియు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో అందచేశారు. మరియు మఠం సెంటర్ లొ బ్రహ్మంగారి విగ్రహం ఏర్పాటు చేసి మాఢవీధులు ఏర్పాటు చేయాలని, అలాగే మఠం లొ జరిగిన పలు అభివృద్ధి పనులను మండల నాయుకులతో కలసి పర్యవేక్షణ చేశారు. మఠం లొ జరిగే అభివృద్ధి పనులకు నాయుకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లొ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసులరెడ్డి, పోలీరెడ్డి, సుధాకర్, పట్టాభి, నాగయ్య, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్చండి

ప్రజా భూమి, రామచంద్రపురం

ప్రభుత్వ బడులలో పిల్లలను, విద్యార్థులను చేర్పించాలంటూ రాయలచెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామం పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతో కలిసి రాయలచెరువు, ఒడ్డుకాలువ, చిట్టత్తూరు గ్రామాలలో తిరిగి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించాలని కరపత్రాలు పంచుతూ విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాయలచెరువు సర్పంచ్ మురగయ్య, ధనుంజయులు ఉపాధ్యాయులు మైథిలి, లోకేశ్వరి, కృష్ణవేణి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677